


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు


శుక్రవారం 14, జులై, 2023 16 పేజీలు


## గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది



16లో.. మాజీఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# కొత్త కోడళ్లకు రేషన్‌కార్డులు ఎక్కడా!




2 లో..






- మార్పులు, చేర్పులకు ఎదురుచూపులు
- అర్హులైన లబ్ధిదారులకు తప్పని ఇక్కట్లు
- జిల్లాలో వేలకు పైగా దరఖాస్తులు

జనగామ, ప్రభాతవార్త : ఇంట్లో అన్నీ ఉన్నా వండుకోనికి బియ్యం లేనట్లుగా తయారైంది సామాన్య ప్రజల పరిస్థితి, జనగామ జిల్లాలో రేషన్ కార్డుల వ్యవహారం. రేషన్‌కార్డుల్లో మార్పులు చేర్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో జిల్లాలో రేషన్ బియ్యం రాక ఎంతోమంది లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఐదునుంచి ఆరు ఏళ్లుగా గడుస్తున్నా రేషన్‌కార్డుల్లో ఇతర కుటుంబ సభ్యుల పేర్లను చేర్చకపోవడంతో తిప్పలు ఎదురవుతున్నాయి. ఒకవైపు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడం, మరోవైపు పాతరేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు నిరాశకు గురవుతున్నారు.

# కుదించుకు పోతున్న ఆర్టీవో స్థలాలు

2 లో..



- రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న భూకబ్జాదారులు
- సర్వే నంబర్లు ఒక దగ్గర నిర్మాణాలు మరో దగ్గర
- 137 సర్వేనంబర్లో ధస్తావేజులు 140లో క్రయ విక్రయాలు
- చోద్యం చూస్తున్న ఆర్టీవో రెవెన్యూ కార్పోరేషన్ అధికారులు



16లో..

## మిల్లింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

మహబూబాబాద్, జూలై13, ప్రభాతవార్త

జిల్లాలో రబీలో సేకరించిన ధాన్యంలో మిల్లింగ్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.




వార్త దినపత్రికకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ యం. నరేష్ కుమార్
M.B.B.S., MDRD (Gandhi) - Radiologist

డా॥ ఆకుల స్పజన
M.B.B.S., DMRD - Radiologist

డా॥ ఆకుల సంజీవయ్య
MD (Osm)
జనరల్ ఫిజిషియన్

అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు చేయబడును

SRUJANA HOSPITAL

సృజన హాస్పిటల్

జయడిలక్స్ రోడ్, పరకాల, జిల్లా హన్మకొండ

# కొత్త కోడళ్లకు రేషన్‌కార్డులు ఎక్కడా..

(మొదటి పేజీ తరువాయి..)

**కొత్తకోడళ్లకు దక్కని రేషన్..:**

ఆహార భద్రత కార్డుల్లో పేర్లను సులభంగా తొలగిస్తున్నా అదేస్థాయిలో నూతన పేర్లను ఆమోదం చేపట్టకపోవడంతో పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన కొత్తకోడళ్లకు రేషన్‌కోటా దక్కని పరిస్థితి ఎదురవుతోంది. వివాహమై ఇంటిపేరు మారినా రేషన్‌కార్డులో మాత్రం పేరు నమోదు కావడం లేదు. జిల్లాలో వేల మంది కొత్తకోడళ్ల పేర్లు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు సరైన సమాచారం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై నాలుగేళ్లుగా కార్యాలయాలలో దరఖాస్తులు పేరుకపోయాయని తెలుస్తుంది. పేర్ల తొలగింపు ప్రక్రియ మాత్రం నిరంతరంగా కొనసాగుతుంది. పేరు నమోదుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ ప్రభుత్వం లాక్ చేయడంతో సమస్య ఏర్పడుతుంది.

**జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆహార భద్రత కార్డులు..:**

జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 486రేషన్ దుకాణాల ద్వారా ప్రతీ నెలా పేదలకు ఉచిత బియ్యం రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది. జిల్లాలో మొత్తం 161237రేషన్‌కార్డులుండగా ఇందులో 150449 ఆహారభద్రతా కార్డులు, 10698అంత్యోదయ కార్డులు, 90 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. ఈ కార్డులు ఉన్నవారికి ప్రతినెలా 2336.887మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని 486650మందికి పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేస్తున్నారు.

**జిల్లా వ్యాప్తంగా 5325దరఖాస్తులు పెండింగ్..:**

జిల్లా వ్యాప్తంగా కొత్తరేషన్ కార్డు దారులు అధికారుల లెక్కలలో మొత్తంగా 5325దరఖాస్తులు ఉండగా వీటిలో లబ్ధిదారుల సంఖ్య 25వేలకు పైగానే ఉన్నట్లు తెలుస్తుంది.

**పేరుకపోయిన దరఖాస్తులు..:**

పెళ్లి కాగానే పుట్టింటి కార్డు నుంచి పేర్లు తొలగుతాయని కొందరు యువతులు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంటున్నారు. వారి పేరుతో ఉన్న యూనిట్‌ను అధికారులు తొలిస్తున్నారు. అత్తారింటి కార్డులో పేరు చేర్చే ఆప్షన్ లేకపోవడంతో కొందరు తొలగింపుకునకు అంగీకరించడం లేదు. సదరు కార్డులు అలాగే కొనసాగుతుండగా పలు గ్రామాల్లో పేర్లు తొలగించాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు విచారణ చేసి తొలగిస్తున్నారు. నాలుగు సంవత్సరాల వ్యవధిలో రేషన్‌కార్డుల్లో ఒక్కపేరు కూడా చేర్చలేదని అధికారులు అంటున్నారు. పేరు నమోదుకు నిరీక్షిస్తున్నవారి సంఖ్య సుమారుగా 20వేలకు పైచిలుకు ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగా పెళ్లి, వేరు కాపురం ఉంటున్న వారు కొత్తకార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల సంఖ్యకూడా భారీగానే ఉంది.

**తొలగింపులు సులువే..:**

ఐదేళ్లలో మరణించిన వారిపేర్లు ఇంకా కొనసాగుతుండటంతో యూనిట్ల సంఖ్య అలాగే ఉండడంవల్ల రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. కొత్తగా పెళ్లి అయిన వారు వెంటనే పేరు తొలగింపునకు స్థానికంగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత గిర్దావర్ విచారణ చేసి తహసీల్దార్ లాగిన్‌కు పంపిస్తారు. పేరు తొలగించినట్లు తహసీల్దార్ జారీచేసిన ధ్రువీకరణ పత్రం తీసుకుని డీఎస్‌వో కార్యాలయంలో అందచేయాల్సి ఉంటుంది. విచారణచేసి పేరు చేరుస్తారు. దీనికి కమిషనరేట్ నుంచి ప్రత్యేక అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కూడా అత్తారింటికి ఉన్న కార్డుల్లో మాత్రమే పేరు చేరుతుంది. కొత్తగా పెళ్లయిన జంటకు మాత్రం కార్డు జారీ అయ్యే అవకాశం లేదు. ప్రభుత్వం ఆప్షన్ ఇస్తే పరిశీలించి నమోదు చేస్తామని సంబంధిత అధికారులు అంటున్నారు.

**ప్రభుత్వ అనుమతి రాగానే కార్డులన్నీ ఆమోదం పొందుతాయి..:**

**జిల్లా సివిల్‌సప్లయ్ అధికారిణి రోజారాణి**

జిల్లాలో రేషన్‌కార్డుల్లో మార్పులు చేర్పులకు వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తున్నాము. కొత్తరేషన్‌కార్డుల దరఖాస్తుల వివరాలను పంపుతున్నాము. కొత్తకార్డులను మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చే మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నాము.

# అన్ని రకాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి**

**-పినపాక నియోజకవర్గ అధికారుల సమావేశంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :**



అన్ని రకాల పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక చొరవ చూపి నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తొలుత జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుదించుకు పోతున్న ఆర్టీవో స్థలాలు





**వరంగల్ జూలై13 ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లా రోడ్డు రవాణ సంస్థ కార్యాలయానికి కెటాయించిన భూమి భూకబ్జాదారులు ఆక్రమణతో రోజు రోజుకు కుదించుకు పోతోంది. నగరంలో భూమి ధరకు రెక్కలు రావడంతో భూకబ్జాదారులు నకిలీ ధస్తావేజులు సృష్టించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కొనుగోలు చేసిన భాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి ఫిర్యాదుచేసినా పట్టించుకునే వారే కరువయ్యారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి న సంభందిత ఆర్టీవో రెవెన్యూ కార్పొరేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలు కాపాడాల్సి న అధికారులు అంగ భలానికి లేదా అర్ధ భలానికి తలొగ్గుతున్నారో ఏమోకానీ సామాన్య ప్రజానీకానికీ ఉపయోగపడే ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కావడంపై స్థానిక ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తగ్గుతున్న విస్తీర్ణం:**

వరంగల్ జిల్లా రోడ్డు రవాణ సంస్థ కార్యాలయానికి అప్పటి ప్రభుత్వం సుమారు రెండు ఎకరాల ఇరువై గుంటల స్థలాన్ని కెటాయించినట్లు అప్పటి రికార్డులు చెబుతున్నాయి. ఆర్టీవో ఉన్నతాధికారులు వరుస వ్యవధి కాలంలో బదిలీలు అవుతుండడం పట్టించుకునే వారు లేక పోవడం భూకబ్జాదారులు తెలివిగా ఆక్రమిస్తున్నారు. గతంలో ఆర్టీవో అధికారి శివరామయ్య ఆర్టీవో కార్యాలయం విస్తీర్ణం హద్దులు ఏర్పాటు చేసి ప్రహారీగోడ నిర్మించారు. అట్టి అధికారి బదిలీ అనంతరం భూకబ్జాదారులు షరా మామూలే కార్యాలయాలు సెలవు దినాల్లో అర్ధరాత్రుల్లో కాంపౌండ్ గోడను తొలగించకుండా కలుపుకుని నిర్మాణాలు చేయడం స్థానిక ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. తెలిసి తెలియక అట్టి స్థలాలు కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు చేసిన వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది.

**సర్వేనంబర్లతో మోసాలు**

ఆర్టీవో స్థలం కోసం 140 ప్రత్యేక సర్వేనంబర్‌లో సుమారు రెండు ఎకరాల ఇరువై గుంటల స్థలాన్ని కెటాయించింది. స్థానికంగా ఉన్న కొందరు రియల్ ఎస్టేట్ అధికారులు భూకబ్జాదారులతో మిలాకాత్ అయ్యి ఎక్కడో గతంలో అమ్ముకున్న సర్వేనంబర్ 137 బై ఎ,బి లంటూ ధస్తావేసుల సృష్టించి విక్రయించినట్లు స్థానికులు చెబుతున్నారు. సంబంధంలేని కోర్టు ఒఎస్ నంబర్ 157బై 2004, ఐఎ నంబర్ 157బై 2004, 878 ఆఫ్ 2012 అని పొంతన లేని కోర్టు నెంబర్లతో రెవెన్యూ అధికారులను తప్పుదారి పట్టించి రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు స్థానికంగా ప్రచారం సాగుతుంది. అర్ధబలం అంగ భలం ఉపయోగించి అమాయకులకు ప్లాట్లను కట్టబెట్టారని మరికొందరికి ఇండ్లను నిర్మించి విక్రయించినట్లు భాదితులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఆర్టీవో కార్యాలయం భూవివాదం సంబంధిత అధికారులు చొరవ తీసుకుని భయభ్రాంతులను తొలగించాలని ఆర్టీవో స్థలాన్ని రక్షించాలని స్థానికి ప్రజలు సామాజిక వేత్తలు వేడుకుంటున్నారు.

# వర్షం ప్రభావం వల్ల ఓసీలలో 58 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

**2.45 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబికి అంతరాయం**

**50 మి.మి వర్షపాతం నమోదు**

**సత్తుపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**

అకాల వర్షం ప్రభావం మూలంగా సత్తుపల్లి జేవీఆర్, కిస్టారం ఓపెన్ కాస్టు గనులలో 58 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగగా, పై రెండు ఓసీలలో ఓబి 2. 45 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం ప్రభావంగా 50 మి. మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. రెండు రోజుల పాటు కురిసిన వర్షం కారణంగా పై రెండు ఓసీలలో వర్షంపు నీరు రావడంతో ప్రతి రోజు వెలికి తీయాల్సిన బొగ్గు నీటి ప్రభావంగా నిలిచిపోయింది . జేవీఆర్ ఓసీలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు ఓబీ రోజుకు 1 లక్షా 40 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీతకు అంతరాయం కలిగింది. రెండు రోజుల పాటు కురిసిన ఈ వర్షం కారణంగా జేవీఆర్ ఓసీలో 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2 లక్షల క్యూబిక్ మీటర్ల వెలికి తీయడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. కిస్టారం ఓపెన్‌కాస్టుల రోజుకు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి నిలిచి పోగా, రోజుక ఓబీ 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టి ఉత్పత్తికి తీవ్ర అంతరాయం వాటిల్లింది. ఈ అంతరాయంతో వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయింది. ఓసీలలో చేరిన నీటిని అధికారులు పైపుల ద్వారా మళ్లించేందుకు నిమఘ్నమైనారు.



# గిరిజనులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి గిరిజన సంక్షేమానికి కృషి చేస్తున్నాం

**భద్రాచలం, జూలై 13 – ప్రభాతవార్త:**

మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు, చిన్నారుల నుంచి మొదలుకొని పెద్దల వరకు విద్యతో పాటు గిరిజనులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి గిరిజన సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వచ్చిన సభ్యుల బృందం గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా గిరిజనులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి మూడు రోజుల రీసెర్చ్ చేయడానికి వచ్చిన సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొన్ని సూచనలు ఇస్తూ పీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తున్నామని, ముఖ్యంగా చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అంగన్‌వాడీ సెంటర్‌లో సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, ఉస్మానియా యూనివర్సిటీ బృందం పాల్గొన్నారు.

# గుండెపోటుతో బిఆర్ఎస్ గిరిజన నాయకుడి మృతి

**చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త**


గుండెపోటుతో బిఆర్ఎస్ గిరిజన నాయకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని శంకరం తండా గ్రామంలో గురువారం ఉదయం నెలకొంది. గ్రామానికి చెందిన భూక్య లింగం నాయక్(65) తెల్లవారు జామున కడుపులో మంట, చాతిలో నొప్పి వచ్చిందని రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే క్రమంలోనే ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య ఇద్దరుకుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న గిరిజన పార్టీ మృతి పట్ల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. దశాబ్ధాల కాలంగా రాజకీయాల్లో ఉంటూ లింగం నాయక్ తమదైన ముద్ర వేసుకున్నారు. తొలుత తెలుగుదేశం పార్టీలో కొనసాగిన లింగంనాయక్ పార్టీ పరంగా పదవులు చేపట్టి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. అనంతరం బిఆర్ఎస్‌లో చేరి ఇటు పార్టీ అభివృద్ధితో పాటు మరోవైపు గ్రామాభివృద్ధి కోసం పాటుపడ్డారు. లింగంనాయక్ మృతిపట్ల స్థానికులు, కార్యకర్తలు విచారం వ్యక్తం చేశారు. అందరికి అందుబాటులో ఉంటూ తనవంతు సహకారం అందించే లింగంనాయక్ ఇలా అకాల మరణం చెందడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు.

**ఎమ్మెల్యే దంపతుల పరామర్శా..**

కాగా విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నలు వెంటనే గ్రామానికి చేరుకున్నారు. మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన అకాల మృతి తీరని లోటని వారు పేర్కొన్నారు. కుటుంబానికి పార్టీ పరంగా తమవంతు సహకారం అందిస్తామన్నారు. వీరి వెంట ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## ట్రాన్స్‌ఫార్మర్లతో పొంచి ఉన్న ప్రమాదం

**- మరోచోటుకు తరలించాలంటూ గ్రామస్తుల వేడుకోలు**

**చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త**



ప్రధాన రహదారికి చెంతనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమదం పొంచి ఉన్న సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. అక్కడే మూలమలుపులు, ప్రధాన కూడళ్ళతో రెండు ట్రాన్స్‌ఫార్మర్లతో ఎప్పుడు ఎలాంటి పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన కూడలి ఉప్పరపల్లి రోడ్డుకు చెంతనే ఒకటి, దానికి సమీపంలో మరొక ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని అన్నారు. కాగా ఇటీవలే ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగానే మూడు రోజుల క్రితం విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసుకున్నారు. కాగా ఇట్టి ట్రాన్స్‌ఫార్మర్లు ఇక్కడే ఉండటం వల్ల రాకపోకలకు ఇబ్బంది, స్థానికులకు ప్రాణహానిగా ఉందంటున్నారు. విద్యుత్ పునరుద్దరణలో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఊరి చివరికి తరలించాలని పలువురు పేర్కొంటున్నారు. ఎలాగూ నూతన విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేస్తున్నందున ఇదే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## కామ్రేడ్ గణేష్ అన్న ఆశయాలను కొనసాగిస్తాం

**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**



నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కామ్రేడ్ గణేష్ అన్న వర్ధంతి సభను గురువారం జరుపుతూ తన ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ కామ్రేడ్ గణేష్ యవ్వన దశ నుండి పిడిఎస్యు విద్యార్థి సంఘంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల పై జరుగుతున్న అణిచివేతలను దోపిడిని కూల్చివేయాలని పోరాట దారిలో అడుగులేసి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం ప్రజాస్వామ్య కోసం విప్లవం కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం తన ప్రాణాన్ని పోలీసు గుండాల చేతిలో బూటకపు ఎన్కౌంటర్ కావడం జరిగింది. తను మరణించిన తన ఆశయాలను తన స్ఫూర్తిని పునికపుచ్చుకొని కేంద్ర రాష్ట్రాల కిరాతన పాలనను ఎండగట్టేందుకు అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్యం చేసే దిశలో ప్రయాణిస్తున్నామని వారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనులు తెలిసి ప్రజలకు ప్రజాస్వామ్యానికి సరైన పాలనను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలిచెర్ల సందీప్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు గుర్రం అజయ్, ఆదర్ల విక్రం, రవి, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సుమన్, ఐఎఫ్టియు డివిజన్ కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో బీసీ రాజకీయ ప్లీనరీ పోస్టర్ల ఆవిష్కరణ

**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**

ఈ నెల 15న హైదరాబాద్ ఎల్బీనగర్ మన్సురాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీ గోడ పత్రికలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ నాగరాజు, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆచార్య డిగ్రీ కాటేజ్ ఆవరణలో రాష్ట్ర నాయకులు గుండాల మదన్ కుమార్, జిల్లా సలహాదారులు డాక్టర్ డియమ్ జయుడు, ఉపాధ్యక్షులు జీజుల సాగర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వతంత్రానికి ముందు వరణ వివక్షతతో అభివృద్ధికి దూరమైన బీసీల స్వాతంత్ర అనంతరం రాజకీయ కుట్రలతో అణిచివేయబడుతున్నారని అన్నారు. జకావున బీసీ నాయకులందరూ కూడా పార్టీలకు అతీతంగా ప్లీనరీలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శీరంశెట్టి రాజేందర్, మధ్యలో కొమురయ్య, ఆవుల పృద్వీరాజ్, వాడపల్లి రమేష్, గువ్వ రాజ్‌కుమార్, గట్టు శ్రీధర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మెకు కిసాన్ కాంగ్రెస్ మద్దతు



**పర్వతగిరి, జులై 13, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కారించాలని గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 8వ రోజు సమ్మెకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. నూతనంగా మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టి సిబ్బందికి మరిన్ని ఇబ్బందులు తలపెట్టారని వాపోయారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, స్థానికుడైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సైతం సిబ్బంది సమస్యలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనం 20 వేలు చెల్లించాలని, కార్మికుడు మరణిస్తే వారి కుటుంబంలోని ఒకరికి బేషరతుగా ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కల్లెడ గ్రామంలో మూడు గేదెల హర్రాజు

**పర్వతగిరి, జులై 13, ప్రభాతవార్త**

మండలంలోని కల్లెడ గ్రామానికి గుర్తు తెలియని మూడు గేదెలు వచ్చినట్లు గత 15 రోజులుగా వాటి జాడకు ఎవరు రానందున జులై 15 శనివారం కల్లెడ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో హర్రాజు పెట్టుటకు నిర్ణయించబడినట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో కోరారు

## టీఎస్‌సీపీఎస్‌ఇయూ మండల కమిటీ ఎన్నిక

**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**

మండలంలో టీఎస్‌సీపీఎస్‌ఇయూ మండల కమిటీని ఆ కమిటి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. నర్సంపేట మండల శాఖ అధ్యక్షులుగా పి.శ్యాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మల్లయ్య, కోశాధికారిగా బి.నరసింహ, సహాధ్యక్షులుగా ఎస్.గోపాల్‌రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం, చెన్నారావుపేట, నల్లబెల్లి, మండల బాధ్యులు, సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్నిక అనంతరం అధ్యక్షుల తొలి పలుకులో సిపిఎస్ అంతం చేసి ఓపిఎస్ సాధించడానికి రాష్ట్ర కమిటీ పిలుపును అందుకొని ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నిక నిర్వహించిన పెద్దలకు, సహకరించిన ఇతర మండల బాధ్యులకు, సీపిఎస్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లయ్య తెలిపారు.

## అప్పుల బాధతో వ్యవసాయ కూలీ ఆత్మహత్య

**ఎల్కతుర్తి జూలై13 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో వ్యవసాయ కూలీ ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మిడి సంపత్ రెడ్డి 55 ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్ల కసం మూడు ఎకరాల వ్యవసాయ భూమిని విక్రయించినట్లు తెలిపారు మిగతా నాలుగు లక్షల రూపాయలు అప్పులు ఉండడంతో అసలే ఆరోగ్య పరిస్థితి బాగాలేక తీవ్ర మనస్పర్ధానికి లోనై ఎవరు లేని సమయంలో ఇంట్లోనే ఫ్యాన్‌కు హ్యాంగింగ్ చేసుకున్నాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

## ఎమ్మెల్యేపై వాఖ్యలు.. ఇద్దరు సస్పెండ్!

**ఎనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం**



**పరకాల, జులై 13, ప్రభాతవార్త**

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై అనుచిత వాఖ్యలు చేసిన ఇద్దరిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులతో కలిసి మాట్లాడారు. దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన గూడెప్పాడు మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు, గీసుగొండ మండలం ధర్మరం గ్రామానికి చెందిన సునీల్‌ను పార్టీ క్రియాశీలక సభ్యత్వం రద్దు చేసినట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తున్న ధర్మారెడ్డిని అనుచిత వాఖ్యలతో కించపరచడం పార్టీ సిద్ధాంతానికి, విజ్ఞతకు విరుద్ధమని ఆయన అన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యేను విమర్శించడం నీతిమాలిన చర్యగా అభివర్ణిఇంచారు. బిఆర్ఎస్ ఎన్నతికి అంత సమిష్టిగా పనిచేయలే తప్ప పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం సరైన చర్య కాదని అన్నారు. నీతి, నిజాయితీకి కట్టుబడి అంకిత భావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్, ఎర్రబెల్లి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రజలందరు దగ్గరగా చూస్తున్నారని ఇలాంటి సందర్భంలో కుట్రలకు తెరలేపడం పార్టీకి ప్రభుత్వం మంచిది కాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ కుమార్, ఆత్మకూర్, దామెర గీసుగొండ, పరకాల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పాలి

**- ఎమ్మెల్యే జోగురామన్న, రాథోడ్ బాపురావు**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
సీఎం కేసీఆర్ రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఔర్ ఏక్ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో స్ఫూర్తినిస్తా ఉంటే.. అదే కిసాన్ రైతుల పట్ల రేవంత్‌రెడ్డి విషం చిమ్మడం ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. కష్టపడే రైతుల పట్ల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కనీస కనికరం లేకుండా రైతులకు ఉచిత కరెంట్ అవసరమా అంటూ ఏద్దేవా చేసే మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద



నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ రైతుల పట్ల చేస్తున్న కుట్ర పూరిత చర్యలను వివరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసి జాతీయ రహదారిపై దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తొత్తుగా వ్యవహరిసూతన అదే తరహా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులను అవమానించి మాట్లాడడం జరుగుతుందన్నారు. రేవంత్‌రెడ్డి మనసులోని మాటను తనకు తానే బయట పెట్టుకొని అడ్డంగా దొరికిపోయాడన్నారు. రైతులను అవమానించినందుకు కాంగ్రెస్ పార్టీ భారత దేశ రైతులకు క్షమాపణ చెప్పేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అజయ్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, రైతు సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేశ్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లద్ పాల్గొన్నారు.

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షాజిద్‌ఖాన్ అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో గురువారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్యాణం రాజేశ్వర్ ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, బోథ్ నియోజక వర్గ నాయకులు నరేష్ జాదవ్, ఆడే గజేందర్, డాక్టర్ వన్నెల అశోక్, దౌలత్, వైసీపీ మాదవ్; ఎంపీటీసీలు కమలాకర్, రమేశ్‌రెడ్డి, వెంకన్న, సోమన్న, సర్పంచులు రఘు, గంగారాం, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్‌రావు, అశోక్, రఫీక్, గణేష్, పోశెట్టి, పూర్ణచంద్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, ప్రపుల్‌రెడ్డి, దేవిదాస్, మాజీ సర్పంచులు నర్సిములు, విఠల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని శంక్రపూర్ గ్రామానికి చెందిన ఆడే సురేష్‌కి ఊపిరితిత్తుల శస్త్ర చకిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించారు. అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో రెండు కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మున్సిపల్ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. శ్మశాన వాటికలోనని వెల్కమ్ అర్చ్ పనులకు పరిశీలించారు. అలాగే పూర్తయినటువంటి వాటర్ ట్యాంక్‌తో పాటు ప్రహారీ గోడలు ఇతర పనులను పర్యవేక్షించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేసి అందుకు తగ్గ సూచనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు అరుణ్, తిరుపతి, కదిల్ పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**-బిజేపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

**నస్పూర్, ప్రభాతవార్త**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీ టాకీస్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని బిజేపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. ఈ



మేరకు హిందూ సంఘాల నాయకులతో కలిసి గురువారం నస్పూర్ పట్టణంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గత రెండు సంవత్సరాలుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. హిందువుల ఆరాధ్య దైవంగా కొలిచే ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బిజేపి పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కర్ణకంటి రవి, మునిమంద రమేష్, బోయిని హరికృష్ణ, సత్రం రమేష్, ఈర్ల సదానందం, పానుగంటి మధు, ముదాం మల్లేష్, పట్టి వెంకట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల, ఉద్యోగుల, పిల్లలకు ఐదు శాతం రిజర్వేషన్

**మందమర్రి, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజ్(సింగరేణి ఇన్సిటిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్)లో సింగరేణికి ప్రత్యేకించి 5శాతం రిజర్వేషన్ కోట కింద 7 సీట్లు పొందడం కొసం సింగరేణి ఉద్యోగుల, అధికారుల పిల్లలు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజికి సింగరేణి ఇన్సిటిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్ అని పేరు పెట్టడంతో పాటు ఆ కళాశాలలో 5శాతం సీట్లను సింగరేణి పిల్లలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జివో.నెంబర్ 75ను ఈ నెల 4వ తేదీన విడుదల చేసిందని,ఈ సదవకాశాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే పొందవచ్చని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రకటించినట్లు తెలియజేశారు. ఐదు శాతం రిజర్వేషన్ కింద సింగరేణి కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు లభిస్తాయని, ఈ సీట్లను జాతీయ స్థాయి నీట్ (నేషనల్ ఎలిజిబిలిటి కం ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. ఈ ఈసట్ల కోసం దరఖాస్తు చేయదలచుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి తల్లి లేదా తండ్రి పని చేస్తున్న గని లేదా విభాగం అధిపతుల నుంచి నిర్దేశిత నమూనాలో ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని సమర్పించాలన్నారు. సోమవారం దీనిపై సింగరేణి హెచ్.ఆర్.డి.శాఖ వారు ఒక సర్క్యులర్ విడుదల చేశారని తెలిపారు. వైద్య విద్య చేపట్టాలనుకునే సింగరేణి పిల్లలకు ఇది గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

## నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణ కమిటి ఏకగ్రీవం



**గార్ల, జులై13 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం పున:నిర్మాణం చేయాలని అందుకు నిర్మాణ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల కాంగ్రేస్‌కమిటి తెలిపింది. గురువారం మండల కేంద్రంలోని పార్టికార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని విగ్రహ పున:నిర్మాణాన్ని చర్చించి ఎన్నుకున్న కమిటిలో అధ్యక్షులుగా తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఉపాధ్యక్షులుగా గుండా వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శిగా మాళోత్ వెంకట్‌లాల్, కోశాధికారిగా శంషాద్‌బేగం, కమిటిసభ్యులుగా పసుపులేటి సుజాత రామారావు, బాపనపల్లి సుందర్, కోలకుమార్‌గౌడ్, బాదావత్ రవి, మీరాపటాన్, దీకొండరాము, పోలంపల్లి భిక్షపతి, ఎద్దురవికుమార్, గోసునగేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతు నెహ్రూ విగ్రహాన్ని త్వరలోనే పున: నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్

**జైనథ్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు రోజుల పాటు జైనథ్ మండల స్కూల్ టీచర్స్‌కి ఆయుష్మాన్ భారత్‌ను పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం కార్యక్రమం గురించి శిక్షణ ఇస్తున్నట్లు జైనథ్ మడల పీహెచ్‌సీ డాక్టర్ నయనతా తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గానికి అభినందనలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్‌జిల్లా విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గానికి అభినందనలు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్ష, కార్య దర్శులు నారాయణ, కృష్ణలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో విశ్వహిందూ పరిషత్ భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా హిందూ ధర్మాన్ని నిలబెట్టడంలో విశ్వహిందూ పరిషత్ ముందుంది నానరు. ఆదిలాబాద్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ పరిషత్ హిందూ సమాజానికి సేవలు అందిస్తుందని అన్నారు. నూతన కార్యవర్గం సమర్ధవంతంగా పని చేస్తూ మరింత ముందుకు వెళ్తుందన్నారు . ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు దినేష్ మటోలియా, జ్యోతిరెడ్డి, ముకుంద్, ఆకుల ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను చిన్నచూపు చేస్తున్న ప్రభుత్వం

**జైనథ్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను చిన్న చూపు చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని గురువారం పలు ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. పాఠశాలల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ జరగలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెకు దిగడంతో విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకొని తింటున్నారని, ఇకనైనా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అశోక్‌రెడ్డి, శివయ్య, క్రాంతికుమార్ ఉన్నారు.






### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

# బడుగు బలహీణ వర్గాలకు ఒరగబెట్టింది ఏమి లేదు

- ఆగస్టులో బీసీ గర్జన... బీసీ గర్జనకు రాహుల్, సిద్ద రామయ్య
- లక్షలాది మందితో బీసీల గర్జన విజయవంతంగా నిర్వహిస్తాం
- మాజీ ఎంపి వి.హన్మంతరావు



**ప్రభాతవార్త- హన్మకొండ:**
ఆగస్టు నెలలో నిర్వహించనున్న బీసీ డిక్లరేషన్‌పై ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకులు, బీసీ జిల్లా కార్యవర్గంతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి మాజీ అద్యక్షులు రాజ్యసభ మాజీ ఎంపి వి.హన్మంతరావు హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఒబిసిలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి చేసింది ఏమి లేదు. కర్ణాటకలో ఓబిసిలు మైనార్టీల ఓట్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ కులాల వారిగా సర్వే చేసి ఎందుకు బయటపెట్టడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకు బీసీ బడ్జెట్ పెట్టలేదు. టిఆర్‌ఎస్ నుండి బిఆర్‌ఎస్‌గా మారినప్పుడే ఇక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీణ వర్గాలకు ఒరగబెట్టింది ఏమి లేదు. కేసిఆర్ ఎన్నికల్లో హామీల్లో ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామి ఇచ్చారు. ఇచ్చిన హామి ఇవ్వకపోగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్ కూడా బిఆర్‌ఎస్ ప్రభుత్వం తొలగించాలని చూస్తుందన్నారు. కేసిఆర్ తెలంగాణ ప్రజలని బానిసకాదు. తెలంగాణలో రైతే రాజు అన్న కేసిఆర్ నువ్వు ఖమ్మంలో రైతుల పండిన పంటకు సరైన ధర కల్పించండి అని ధర్నా రైతులకు బేడీలు వేసి జైల్లో కూర్చోపెడతావ? కాంగ్రెస్ ప్రభుత్వంలో అడవి బిడ్డలకు వ్యవసాయం చేసుకునేందుకు పోడు భూములు ఇస్తే వారిని బెదిరిస్తూ వారిపై కేసులు పెడుతూ పోడు భూములు లాక్కుంటావా? ఎస్సీ,బీసీ, మైనార్టీకు ఎక్కడ అన్యాయం జరిగిన మేము తప్పనిసరిగా పోరాడుతాం. దేశంలో కాంగ్రెస్ హవా సాగుతుంది. రాహుల్‌గాంధీకి ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తోంది. వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్, బిజెపిలు ఓటమి చవి చూడటం ఖాయం. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆదేశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, పరకాల నియోజకవర్గ బాధ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్దన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జాఅజీజుల్లాబేగ్, గుంటి స్వప్న, ఎన్‌ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, యువజన జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధిపె సమీక్షా సమావేశం



**పర్వతగిరి, జులై 13, ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ వరంగల్ రెండవ స్థాయి సంఘం గ్రామీణాభివృద్ధిపై సమావేశం చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జరుగగా జడ్పిటిసి సుదర్శన్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ ఎండి సర్వార్, పోలీస్ ధర్మారావు, అధికారులతో పాల్గొని సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ రోజు జిల్లా పరిషత్ వరంగల్ రెండవ స్థాయి సంఘం గ్రామీణాభివృద్ధిపై సమావేశం చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, అధ్యక్షతన జరుగగా జడ్పిటిసి సుదర్శన్‌రెడ్డి పోలీస్ ధర్మారావు, అధికారులతో పాల్గొని సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు.

# పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**రాయపర్తి, జులై 13, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంతో పాటు మండలలోని తీర్మాలాయపల్లి, మైలారం కొండూరు గ్రామాలలోని సబ్ స్టేషన్ వద్ద రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని వాఖ్యలకు నిరసగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను టిఆర్‌ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతులకు మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీని బొందపెడుదాం, కేసిఆర్ రైతు రాజ్యాన్ని కొనసాగిస్తాం అని నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, కులంపెల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సర్పంచ్‌లు గారే నర్సయ్య, లేతాకుల సుమతియాదవరెడ్డి, కర్ర సరిత రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, చెడుపాక కుమార్, గజావెల్లి అనంతప్రసాద్, ఎంపిటిసి బిల్లా రాధిక, సుభాష్‌రెడ్డి, గాడిపెల్లి వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు ముద్రబోయిన వెంకన్న, చిన్నాల ఉప్పలయ్య, యాదగిరి వనపాక సుధాకర్, చిన్న యాకయ్య, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, పార్టీ ముఖ్య నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

**పరకాల, జులై 13, ప్రభాతవార్త**
గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద ఎనిమిదవ రోజు గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నేతలతో కలిసి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలనీ వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు స్వీపర్‌లకు 15600రూపాయల వేతనం ఇవ్వాలని పంపు ఆపరేటర్లు ఎలక్ట్రీషియన్, డ్రైవర్, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19500 రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు ఉన్నాయని వీనిటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రమాదము జరిగితే మరణించిన కుటుంబానికి పదిలక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఈ హామీలను నెరవేర్చేవరకు సమ్మె చేస్తున్న సిబ్బందికి బిజెపి మద్దతు ఇస్తుందని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయబద్దమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, స్థానిక కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, బలబద్ర రాజు మంద రమేశ్వర్, ఆర్‌పి. సంగీత తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్డీప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, డాక్టర్ దామెర భిక్షపతి, డా.ఉషారాణి, డా.శ్రీదేవి, డాక్టర్ నహీదాపర్వీన్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రవీందర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ స్వామి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ సరిత, డాక్టర్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 18నుంచి బీఫార్మసీ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో జరగనున్న బీఫార్మసీ పరీక్షలు ఈనెల 18నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. బిఫార్మసీ 8వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 18, 20, 23, 25తేదీలలో, ఏడవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 19, 21, 24, 26 తేదీలలో జరుగుతాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## కేయూ వీసీకి శుభాకాంక్షలు



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :**
కేయూ యూనివర్శిటీకి న్యాక్ ఏప్లస్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా కేయూ యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విభాగంలోని సహాయక రిజిస్ట్రార్ శ్రీధర్ పంజాల, డాక్టర్ మంజుల, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి విజయం పొందడం అభినందనీయం



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :**
న్యాక్ ఎప్లస్ గ్రేడ్ కాకతీయ విశ్వవిద్యాలయం పొందిన నేపథ్యంలో శాతవాహన విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్, విశ్రాంత ఎకనామిక్స్ ఆచార్యులు ఆచార్య మహ్మద్ ఇక్బాల్ అలీ పుష్పగుచ్ఛంతో వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌ను అభినందించారు. సమిష్టిగా ఈవిజయం పొందడం అభినందనీయం అన్నారు. విశ్వవిద్యాలయానికి మంచి భవిష్యత్ ఉందని కొనియాడారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కరంటు షాక్: ఎమ్మెల్యేపెద్ది

- రేవంత్‌రెడ్డి వాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ శ్రేణులు

**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కరంటు షాకే అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు రైతులకు 3 గంటల కరంటు చాలు అన్నాడు. రానురాను అన్ని సంక్షేమ పథకాలను బంద్ చేస్తడు అని రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. నర్సంపేట పట్టణం వల్లభ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పట్టణ పార్టీ నిర్వహించిన గురువారం నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ అండ్ కౌన్సిలర్స్ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, నాయకులు, పాల్గొన్నారు.

**ఖానాపురంలో..**

మండలంలోని మంగళవారంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చి ఆదుకుంటుంటే రైతంగానికి మూడు గంటల కరెంటు విద్యుత్ చాలని ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు అవసరం లేదని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్,



మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మంగళవారిపేట సర్పంచ్ లావుడ్య రమేషన, వేపచెట్టుతండా సర్పంచ్ భూక్య పద్మ వెంకన్న, భద్రతండ సర్పంచ్ గుగులోతు పద్మ అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల యాదగిరి, శ్రీనివాస్, భూషబోయిన రాజు, బుదరావుపేట ఎంపిటిసి మూలన వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి బాలునాయక్, అండె వెంకటనారాయణ బుదరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే యాకుపాషా, కిషన్, కేశవులు, ముత్తయ్య, నర్సయ్య, పార్టీ నాయకులు డీపీఆర్ న్యూస్ రిపోర్టర్ జలగం రమేష్ పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

తెలంగాణ పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ దండుగ కేవలం మూడు గంటలు చాలు అని అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ గత రెండు రోజులుగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటిఆర్ పిలువు మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని ఆయా సబ్‌స్టేషన్ల ముందు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో పాటు ఆయన వైఖరిని ఖండించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మండల స్థాయి, గ్రామ స్థాయి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట సబ్‌స్టేషన్, దుగ్గొండి సబ్‌స్టేషన్, రేకంపల్లి సబ్‌స్టేషన్, రంగాపురం సబ్‌స్టేషన్ల ముందు రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలకు నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రైతన్నకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అని అనడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్క లేని విధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఫలాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, తోకల మంజుల నర్సింహారెడ్డి, ఒడేటి తిరుపతిరెడ్డి, ఊరటి మైపాల్‌రెడ్డి, యాదగిరి సుధాకర్, వంగేటి అశోక్‌కుమార్, గుండెకారి రవికుమార్, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, తొగరు వెంకటేశ్వర్లు, కామిశెట్టి ప్రశాంత్, కూస రమేష్, గుండెకారి రంగారావు, తిరుపతి, మధు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, మోడెం కోటి, తోటకూరి రాజు, యుగేందర్, శంకర్, తుమ్మలపల్లి మహేందర్, రమేష్, స్వామి, విఘ్నేశ్వర్, రమేష్, శ్రీనివాస్, బిక్షపతి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వ పతనం తప్పదు

**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వ పతనం తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి హెచ్చరించారు. ఈ సందర్భంగా గురవారం రోజున గత 8 రోజులుగా నర్సంపేట పట్టణంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న రిలే దీక్షలను పార్టీ నాయకత్వం సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను వెలదీస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సిలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను 19 వేలు వేతనం చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 పంపు కార్పొరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19,500 వేతనం నిర్ణయించి అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ కార్డులు జారీ చేయాలని, వారి పిల్లలకు కార్పొరేట్



స్థాయిలో విద్యానందించాలన్నారు. కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్, ఎంసీపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులపై దాడిని ఖండించండి




**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**

విద్యార్థి సంఘాల నాయకులపై దాడిని ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలోని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నర్సంపేట ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ మాట్లాడుతూ బుధవారం జరిగినటువంటి బంద్‌లో విద్యారంగ సమస్యలను పరిష్కారించాలని హైదరాబాద్ రాష్ట్ర కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మంత్రుల నివాస సముదాయాలను ముట్టడికీ ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠీఛార్జి చేసి గాయపర్చారు. బూతులు తిడుతూ అమ్మాయిలను కూడా లాగి బలవంతంగా అరెస్ట్ చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం సక్రమంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదు, హాస్టల్స్, గురుకులాలకు నోట్స్ పుస్తకాలు ఇవ్వలేదు. సొంత భవనాలు లేకుండా నడుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యల మోహన్, రజిత, శ్రీలత, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**దుగ్గొండి, జులై 13, ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని మండల జెఎసి అధ్యక్షుడు గాదెం రాజాలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మె గురువారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. కార్మికులు కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి చాలిచాలని వేతనాలతో గ్రామపంచాయతీలో వెట్టిచాకిరి చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందితే పదిలక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్, యాకయ్య, భగవాన్‌రెడ్డి, రమేష్, బాబుమియా, సదయ్య, బిక్షపతి, సాంబయ్య, గంగాడి అశోక్‌రెడ్డి, పుట్టపాక రాజేందర్, నాగెల్లి సూరయ్య, ఇక్బాల్, సత్యం, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త**



రాబోయే ఎన్నికలలో ఓటమి భయంతో వేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి అసత్య ప్రచారాలు చేయడం సిగ్గు చేటని ముగ్ధుంపురం ఎంపీ టీసీ చీకటి స్వరూప ఒదయ్య గౌడ్ అన్నారు. గురువారం ముగ్ధుంపురం గ్రామంలో టీఆర్ఎస్ అసత్యపు ప్రచారాలు ఖండిస్తూ, ముగ్ధుంపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వరంగంటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అమెరికాలో తానా సభాలో కరెంట్ విషయమై జరిగిన చర్చలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వాస్తవాలను పక్కనపెట్టి, వ్యాఖ్యలను వక్రికరించి, రాష్ట్రంలోని కేసీఆర్ కేటీఆర్ మాటలను మాడుగులు ఒత్తుతూ టీఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు రైతులకు ఇచ్చిన హామీలను మరచి నెరవేర్చక పోగా, వచ్చే ఎన్నికలలో రైతులు ఎవరు టీఆర్ఎస్ ఓట్లు వేసే పరిస్థితి లేదని గ్రహించి, రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారం చేయడం సిగ్గుమాలిన తనానికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపినాయక్, ఉపాధ్యక్షులు ఇస్లావతు నరాన్, వార్డు సభ్యులు వెలదండి భారతి మధు, మాజీ వార్డు సభ్యులు గన్నోజు రవీంద్రాచారి, రాయపురి మల్లికాంబ, పల్లకొండ రమేష్, కురుమ సంఘం అధ్యక్షులు కొమ్మ బాలకొమురయ్య, కుండె లింగస్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొల మధులత భాస్కర్, కొల రవికుమార్, సంఘం ఉపాధ్యక్షులు అల్లి అశోక్, కొమ్మ కట్టయ్య, నాంపల్లి రజిత వెంకన్న, బండారి సతీష్, గన్నోజు లింగాచారి, మామిడాల రమేష్ చందవతు భద్రు, ఇస్లావతు సాయికుమార్, పైడిపెల్లి అశోక్, వేమునూరి సత్తయ్య, ఎలబోయిన కుమారస్వామి, ఎగ్గడి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కార్మికుల దీక్షలు

**చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె విజయ వంతంగా కొనసాగుతుంది. న్యాయపరమైన డిమాండ్లు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె నిరంతరం సాగుతుంది. కార్మికులు విధులు బహిష్కరించి దీక్షలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి తమ డిమాండ్లను నెరవేర్చాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్, మండల బాధ్యులు కంచ దూడయ్య, కుసుమ సురేష్, శ్యామ్‌కుమార్, లింగన్న, మంగ సాంబయ్య, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లబెల్లి రాజన్న అధ్యాయనోత్సవం

**నల్లబెల్లి, జులై 13, ప్రభాతవార్త**



ఇటీవల నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రతిష్ట కాబడిన రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఘనంగా రాజన్న అధ్యాయనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం వేకువ జామునుండే గణపతిపూజ, పుణ్యాహావచనం, సంప్రోక్షణ, మహాత్రోష రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణస్వామివ్రతం, రుద్రహోమం, మూలమంత్ర ఆవాసనం, ఘనంగా నిర్వహించినట్లు పురోహితులు అవదానుల సీతారామశాస్త్రీ, కమల్‌శర్మ, రాకేష్‌శర్మలు పేర్కొన్నారు. అనంతరం అఖండ నైవేద్యంతో కూడిన పలు రకాల ప్రసాదాలను శ్రీ రాజరాజేశ్వరిసమేత నల్లబెల్లి రాజేశునికి నివేదించినట్లు వారు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టి మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత దాతలు, రాజపోషకులు తాటిపెల్లి రవీందర్, విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, గంగిశెట్టి శ్రీనివాస్‌విజయలక్ష్మి, మురికి మనోహర్, రేణుక, రవీందర్‌సంధ్య, రామిని చంద్రమౌళి అరుణ, పురం భద్రీనాద్‌స్వప్న, రాజేశ్వర్, సంతోష్, సుకన్య, విజయలక్ష్మి, మోడెం భద్రయ్య, విజయ, నాగెబెల్లి శ్రీనివాస్, నాగమణి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్వామి, రమేష్, సంతోష్, సతీష్, రజిత తదితర భక్తులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

సీపీఎం పార్టీ పసర గ్రామ కమిటీ నాయకుడు కొల్లు మల్లారెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరలి లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం అతని స్వగృహంలో అతని భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాల నుండి సిపిఎం పార్టీలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతూ అహర్నిశలు పార్టీ ప్రజాసంఘాల కార్యక్రమాల్లో పాల్గొనే వాడని, పాఈర్ట అంటే అతనికి ఎనలేని అభిమానమని ఆయన అన్నారు. అనంతరం అతని భౌతిక కాయంపై ఎర్రజెండా కిప్ప ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని జోహార్లు అర్పించారు. ఈ



అంతిమయాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల ఇవెంకటరెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆదిరేఎడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల పోఒషాలు, సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ సిప్పిడి ఆదిరెడ్డి, నాయకుల ఉయానాల ధర్మారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మండలంలో మహ్మాత గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

కన్నాయిగూడెం మండలంలో గురువారం మహాత్మగాందీ గ్రామీణ ఉపాధి హామి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. మొత్తం రూ.7,86,09,716 ఈ తనిఖీల్లో 11 గ్రామపంచాయితీలలో రూ.68607 అవినీతి బయట పడింది. ప్రజా వేదికలో ప్రజాప్రతినిధులు ప్రజలు కొసమెరుపు ఈ ప్రజావేదిక కార్యక్రమంలో డి ఆర్ ఓ బాలకృష్ణ , ఏ పి డి వెంకటనారాయణ, ఎంపీడీవో పని చంద్ర, ఏపీవో అంకుష్, క్యుసి రామనాథం ఎస్సార్ పీ, సురేష్, సురేందర్, ఎంపీఓ, రామకృష్ణ పంచాయితీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గోన్నారు.

## గోదావరిలో విపత్తు రిహార్సల్స్..



**వాజేడు ప్రభాతవార్త:**

గోదావరి వరదల విపత్కర పరిస్థిల్లో ప్రజల ప్రాణాలను ఎలా రకించాలో అనే దానిపై గురువారం వాజేడు మండలం ముళ్లకట్ట బ్రిడ్జ్ వద్ద ములుగు జిల్లా విపత్తు ప్రతి స్పందన సిబ్బంది రిహార్సల్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా గోదావరి నదిలో రాబోవు వరద ఉధృతిని ఉదుర్కోని ప్రజల ప్రాణాలను ఏ విధంగా రకించాలని సన్నాహాక కార్యక్రమంలో భాగంగా రిహార్సల్స్ నిర్వహించారు. జిల్లా పోలిస్ వారి హై పవర్ బోట్ తో ఈ ట్రైయల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్సీ గౌస్ ఆలం, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఏటూరునాగారం సిఐ రాజు, ఏటూరునాగారం ఎస్సై గుట్టం కృష్ణప్రసాద్, వాజేడు ఎస్సై అశోక్, ఫిషర్ మెన్, గజ ఈతగాళ్ళు తదితరులు పాల్గోన్నారు.

## పాతముగ్దుంపురంలో మొక్కల పంపిణి



**చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త**

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో గురువారం మొక్కల పంపిణి చేపట్టారు. ఏడో విడుత హరితహారంలో భాగంగా గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్యల ఆధ్వర్యంలో పలువురికి మొక్కలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాక వాటి పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు. దీంతో పర్యావరణం కాపాడుకోవడం జరుగుతుందన్నారు. హరితహారం కార్యక్రమం విజయవంతానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల సదయ్య, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ శంషోద్దిన్, కోఆప్షన్ సభ్యులు ననుమాస కర్ణాకర్, వార్డు సభ్యులు వీరస్వామి, జాని, శంకేషి రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, కొయ్యల స్వప్న, గద్దల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన వినియోగదారుల సంఘ బాధ్యులు

**చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త**

అనారోగ్యంతో బాదపడుతున్న బాధ్యుడిని జిల్లా వినియోగదారుల మండలి సమాచార కేంద్రం బాధ్యులు గురువారం పరామర్శించారు. స్థానిక కట్టయ్యపల్లికి చెందిన జిల్లా వినియోగదారుల మండలి సమాచార కేంద్ర కార్యదర్శి, జాగృతి విద్యానికేతన్ పాఠశాల యాజమాని ఈగ సత్యనారాయణ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సోషల్ వర్కర్ వర్క్ ఆర్గనైజర్ బెజ్జంకి ప్రభాకర్‌లు ఇంటికి చేరుకొని పరామర్శించారు. అతని యొక్క యోగ క్షేమాలు తెలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిన వెంకటస్వామి, స్వేచ్ఛశ్రీ సంస్థ నిర్వాహకురాలు మైస వసంతకుమారి, స్టేట్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు రాజోజు రవీందర్, మండల కన్వీనర్ నాగెల్లి సారంగంగౌడ్ తదితరులు ఉన్నారు.



## 102 లో డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ



**ఏటూర్‌నాగారం, జూలై 13, ప్రభాతవార్త:**

ములుగు జిల్లాలో ఈఎంఆర్ 102 సంస్థలో డ్రైవర్ పోస్టులకు (పైలెట్) ఉద్యోగాల కొరకు ఈ నెల 15వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ములుగు జిల్లా మేనేజర్ నరేష్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్ధులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 23 సం॥ నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని, ఎల్ఎంవి బ్యాడ్జి కలిగి ఉండి కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10. గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తు చేసకున్న అభ్యర్ధలు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జీరాక్స్ కాపీలను తీసుకొని హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ : 9121232224, 9154269788 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఎంజాయ్.. స్మోకింగ్ విత్ గంజాయి..!

### పెడదారి పడుతున్న కామారం

### డ్రగ్స్‌కు అలవాటు చేస్తున్న స్మగ్లర్లు

**పరకాల- ప్రభాతవార్త**

పరకాల ప్రాంతంలో కామారం పెడదారి పెడుతోంది. గంజాయి మాజీ స్మగ్లర్లు యువతను ఆ అలవాటుకు పాల్పడుతున్నారు. ఎంజాయ్... స్మోకింగ్ విత్ గంజాయి అనుకుంటూ యువత పెడదారి పడుతుంది. పదవ తరగతి నుంచి డిగ్రీ చదివే వారికి గంజాయి అలవాటుగా మారిపోయింది. అందుకోసం అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకున్నారు. పరకాల పట్టణంలోని దామెర చెరువు పరిసర ప్రాంతాలు, పరకాల-నాగారం శివారులోని పైడిపల్లి చెరువు ప్రాంతాలలో ఈ దందా కొనసాగుతున్నట్లు బహిరంగ చర్చ జరుగుతోంది. అంతేకాకుండా ఒంటరి రూంను కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం. దందాకు అండ దండలుగా మాజీ ఎంజాయి సమ్మగ్లర్లు వ్యవహరిస్తున్నట్లు బహిరంగ చర్చ జరుగుతుంది. ఆ మాజీ స్మగ్లర్లు ప్రముఖులైన వద్ద జీతాలకు పనిచేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ అక్రమంగా గంజాయి దందాకు పాల్పడుతున్నట్లు సమాచారం. వార్త ప్రతినిధి ఆయా ప్రాంతాలకు వెళ్లగా తమ కోసం వెతుకుతున్నారని గంజాయి ఎంజాయ్ దారులు అడ్డ మారడం గమనార్హం. పరకాల పట్టణానికి ఇరువైపుల అనువుగా ఉండే ఒక కాలనీ వాసుడితో పాటు మరి కొందరు మాజీ గంజాయి, స్మగ్లర్లు దందా కొనసాగిస్తున్నారు. గతంలో రూపాయికి లభించే సిగరేట్‌లో గంజాయిని నింపుకొని ఆస్వాధించేవారు. ప్రస్తుతం ఇతరాత్ర సిగరేట్లలో సగం పొగాకు తొలగించి అందులో గంజాయి నింపి సేవించడం విశేషం. బహిరంగ ప్రదేశాల్లో ఈ దందా కొనసాగుతున్నా పెట్రోలింగ్ మరిచిన పోలీసులకు ఈ వ్యవహారం దృష్టికి రాకపోవడం గమనార్హం. రాత్రి- పగలు అనే తేడా లేకుండా కొనసాగుతున్న గంజాయి దందాకు చెక్ పెట్టేవారెవరూ? పోలీసా? ఎక్సైజా, మాజీ గంజాయి స్మగ్లర్లను విచారిస్తే దందా బహిర్గతం అవుతుందని బానిసలైన యువత కుటుంబాలు అంటున్నాయి.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పరిష్కరించడంలో పురోగతి కనిపించాలి

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని నగరవాసులు అప్లై చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పరిష్కరించడంలో పురోగతి కనిపించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. గురువారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని తక్కువ పురోగతి ఉందని వేగవంతంగా పరిష్కరించాలని ఆర్థిక అంశాలు ఎల్ఆర్ఎస్‌తో ముడిపడి ఉన్నందున వేగవంతం చేయాలని ఎల్ఆర్ఎస్ అసిస్టెంట్‌లకు గుర్తింపు కార్డులు అందజేస్తామని సాంకేతికంగా ఏమైనా సమస్యలు ఎదురైతే టిపీఎస్‌లతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పరిష్కారం చూపాలని ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున ఏజెన్సీ ఎక్కువ మందిని నియమించుకొని ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సమస్యలను ఒక చాలెంజ్‌గా తీసుకొని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని, నగరంలోని శిథిలా భవనాల తొలగింపు ప్రక్రియలో ఎటువంటి మార్పు కనిపించడం లేదని ముఖ్యంగా ఆయా ప్రాంత పరిధిలోని ఏసీపీలు, ఎటువంటి చొరవ చూడనం లేదని శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుపై వేగం పెరగాలని ఆగస్టు మాసంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, శిథిల భవనాల తొలగింపు ప్రక్రియ యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని, ఇందుకోసం అద్దె ప్రాతిపాదికన జేసీబీలను సమకూర్చుకోవాలని శిథిల నిర్మాణాలకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమీషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈకృష్ణరావు, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, డిప్యూటి కమీషనర్‌లు శ్రీనివాస్‌రెడ్డి,జోనా పాల్గొన్నారు.

# తరగతిగదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, జూలై 13, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద నూతనంగా నిర్మించిన తరగతి గదులు, డైనింగ్ హాల్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా కోట్లాది నిధులు వెచ్చిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా పూసపల్లి పాఠశాలలో కూడా నిర్మాణాలకు రూ.21.89 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేందుకు అందరు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ అహర్నిషలు కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ విజితరవిచందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, సత్యనారాయణరావు, నవీన్‌రెడ్డి, నజీరహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**ఇనుగుర్తి, జూలై 13, ప్రభాతవార్త**

నూతనంగా ఏర్పాటైన ఈ మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.45లక్షల సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబిదబి,ఎంపిడిఓ రవిందర్‌రావు, పిఆర్ ఏఈ మానస,డిఈ నర్సింహ నాయక్, జడ్పిటీసి శ్రీనాథరెడ్డి,సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి,నీలం యాకయ్య,మామిడి శోభన్, రామన్న, జె అరుణ, హరిచంద్రు, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.



# తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైయినీ ఐఎఎస్



**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

గూడూరు తహసిల్ కార్యాలయాన్ని గురువారం ట్రెయినీ ఐఎఎస్ అధికారి (అసిస్టెంట్ కలెక్టర్) పింకేష్‌కుమార్ సందర్శించారు. కలెక్టరేట్ గ్రీవెన్‌సెల్ ఫిర్యాదులకు సంబంధించి గూడూరు మండాలనికి చెందిన ఫిర్యాదులపై ఆయన ఈ సందర్భంగా విచారణ జరిపినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య ఉన్న భూవివాదంపై గ్రీవెన్ స్‌లో అందిన ఫిర్యాదుపై విచారణ జరిపిన అధికారి ఫిర్యాదుదారులతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ సెక్షన్‌ను పరిశీలించిన పింకేష్‌కుమార్ ధరణి ఆపరేటర్‌కు పలు సూచనలు చేసారు.

# వాడీ వేడిగా సర్వ సభ్య సమావేశం

**అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

**అధికారుల పనితీరు బాధాకరం**

**రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి**

**మండలంలో 158 మందికి పోడు పట్టాల పంపిణీ**

**ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు**

**అధికారుల పనితీరులో అసహనం వ్యక్తం చేసిన జడ్పీ చైర్ పర్సన్ బడే నాగాజ్యోతి**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:** వెంకటాపూర్ మండల కేంద్రములోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశం వేడి వేడిగా సాగింది. పలు అభివృద్ధి కార్యక్రమాల మీద, పలు సమస్యల మీద సమావేశం జరిగింది. మండలంలో 158 మందికి రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి, జడ్పీ చైర్మ పర్సన్ బడే నాగజ్యోతి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందునాయక్, ఎంపీపీ బుర్ర రజిత, జడ్పిటిసి రుద్రమదేవి, తహసిల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్ల చేతులమీదుగా పోడు భూములకు పట్టాలు పంపినీ చేయడం జరిగింది. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన వెంకటాపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలంలో స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి హాజరయ్యారు. ఈ సమావేశంలో రెవెన్యూ అశువైద్యం, మిషన్ భగీరధ, ఇరిగేసన్ తదితర శాఖలపైన ప్రగతి నివేదికలు అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తి స్థాయి సమాచారం లేకుండా హాజరయ్యారు. అనంతరం ఆయన ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. వెంకటాపూర్ మండలంఒల అధికారుల తీరు ఆశించిన స్థాయిలో లేదని, వారి పనులు చాలా బాధాకరంగా ఉన్నాయని, వచ్చే సర్వ సభ్య సమావేశానికి అయినా అధికారులు పూర్తి సమాచారంతో రావాలని, వీలైతే మళ్లీ ఆగస్టు నెలలో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని, పూర్తి సమాచారం అందించని అధికారులకు శోకాజు నోటీసులు జారీ చేయాలని స్థానిక ఎంపీడీఓకు సూచించారు.

**ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు: బడే నాగజ్యోతి**

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటేనే అధికారులు ప్రజల మననలు పొందుతారని, రానున్న సర్వసభ్య సమావేశాలలో ఇటువంటి సమస్యలు మళ్లీ పునరావృతం కారాదని, అధికారులు ప్రజాప్రతినిధులతో పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యకమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జెడ్పీటీసీ రుద్రమదేవి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఆర్ఓ మంజుల, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల మన్ననలు పొందాలి : ఎస్పీ గౌష్ ఆలం

**ఏటూర్‌నాగారం, జూలై 13, ప్రభాతవార్త:**

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల మన్ననలు పొందేందుకు కృషి చేయాలని ములుగు జిల్లా ఎస్పీ గౌష్ఆలం అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను, కిట్‌లను , స్టేషన్ పరిసరాలను ఆయన పరిశీలించారు.అనంతరం సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించారు. అనంతరం స్టేషన్ ఆవణలో మొక్కలు నాటారు. అ నంతరం ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు కార్యాకలాపాలను నిరోధించడంలో అహర్నిశలు కృషి చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్; ఎస్ఐ 2 పోరిక లాల్, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రంధాలయ వారోత్సవాలను జిల్లా విద్యశాఖ సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి గురువారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి పఠనోత్సవం, గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించడం జరిగింది. ఆకుల వారి ఘనపురం, అంబేద్కర్ నగర్, ఏటూరునాగారం, రామన్న గూడెం ప్రాథమిక పాఠశాలలను, ఏటూరునాగారం, రామన్నగూడెం ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల యొక్క పఠన సామర్థ్యాలను పరిశీలన చేయటం జరిగింది. తెలుగు గణితం, ఆంగ్లంలో విద్యార్థులు కనీస సామర్థ్యాలను పరిక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విధిగా జూలై మాసం చివరి వరకు పఠనోత్సవం నిర్వహించాలని, అదేవిధంగా గ్రంధాలయ వారోత్సవాలను జరిపించాలని చెప్పారు. పాఠశాలలో ప్రతీ తరగతికి ప్రతీ రోజు ఒక గ్రంధాలయ పీరియడ్‌ను కేటాయించాలని కోరాఉఉ. వారంలో మూడు రోజులు తెలుగు, రెండు ఆంగ్లం, ఒకరోజు హిందీ నిర్వహించాలని సూచించారు. 15 జూలై రోజున తల్లి తండ్రులు సమావేశం నిర్వహించి విద్యార్థుల చేత పఠన పోటీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థుల జన్మదినం రోజు పుస్తకాలు బహుమతిగా ఇవ్వాలనే రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం రామన్నగూడెం పాఠశాలలో గురువారం జన్మదినం కలిగిన జి.కావ్యశ్రీ, బి.నాగచైతన్యలకు పుస్తకాలను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రాజన్న, రాజు, సమ్మయ్య, ఉమాదేవి, స్వర్ణలత, సిఆర్‌పి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



# జల్సాలకు అడ్డాగా వరంగల్ నక్షత్రశాల

**ఉమ్మడి రాష్ట్రంలో నిరవదికంగా వెలుగొందిన నక్షత్రశాల**
**స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ మందు బాబులకు అడ్డాగా మార్చింది**
**మోదీ హయాంలో దేశం గగన తలంలో విహరిస్తుంది**
**కెసిఆర్ పాలనలో రాష్ట్రం మధ్యం మత్తులో ఊగుతుంది**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ జూలై13 ప్రభాతవార్త:**
ఉమ్మడి వరంగల్ నగరానికి తలమానికంగా వెలుగొందిన కార్పోరేషన్ ప్రధాన కార్యాలయం పరిదిలోని నక్షత్రశాల జల్సాలకు, తాగుబోతులకు, మందుబాబులకు అడ్డాగా మారిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిదిలోని హిందూజ ప్రతాప రుద్ర నక్షత్రశాలను స్థానికి బిజెపి నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోది ప్రభుత్వం హయాంలో దేశం గగన తలంలో విహరించి ప్రపంచ దేశాలకు ధీటుగా నిలుస్తుంటే కెసిఆర్ పాలనలో స్వరాష్ట్రంను అక్రమాలకు మధ్యం మత్తుకు బానిసగా మారుస్తున్నారని హెద్దేవచేశారు. విధ్యార్థులను సైన్స్ ద్వారా జ్ఞానవంతులుగా మార్చే వరంగల్ నక్షత్రశాల అధికార పార్టీ చేతగాని తనంతో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో మరుగున పడిందని తెలిపారు. దేశం చద్రయానం పేరుతో ఒకటం విడుత రెండవ విడుత మూడో విడుత అంటూ ప్రయోగం చేస్తుంటే వరంగల్ పాలక వర్గం అవగాహన పెంచే ప్లానిటోరియంను మూలన పడేశారని అగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేకు అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ విధ్యార్థుల భవిష్యత్తుపై లేదని విధ్యార్థులు మేధోశక్తి పెంచుకుంటేనే జిల్లా రాష్ట్ర దేశం భాగుపడుతుందని హితువు పలికారు. రాష్ట్రంలో సామాన్యులకు విధ్యను దూరం చేసే ప్రమాదకరమైన కుటిల ప్రయత్నం జరుగుతుందని దానకి దూడూ బస్వన్న బ్యాచ్ ఎమ్మెల్యేలు ఎంపిలు మంత్రులు దద్దమ్మల్లా తలలు ఊపుతున్నారని అన్నారు. వరంగల్ నక్షత్రశాలను పున:ప్రారంభించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో విధ్యార్థులకు సైన్స్ సాంకేతికను అందించాల్సిన గురుతర బాధ్యత అధికార పార్టీ పాలకులపై ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ప్రచార కార్యదర్శి బైరి శ్యాం సుందర్, గొండా లక్ష్మణ్, మైదం వీరస్వామి, ఒంటెల ప్రసాద్, తుమ్మ రమేశ్, కుసుమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# వామపక్ష విద్యార్థి నాయకులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**మామునూర్ జూలై13 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని రంగశాయిపేట ప్రాంతంలోని గవిచర్ల క్రాస్ జంక్షన్ లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రోహిత్ పిడిఎస్యు అర్జున్ పిడిఎస్యు శశి మాట్లాడుతూ బుధవారం జరిగిన బందులో విద్యా సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మంత్రుల నివాసం ముట్టడికీ ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేయడంను ఖండించారు. బూతులు తిడుతూ అమ్మాయిలని చూడకుండా బలవంతంగా విద్యార్థులపై పోలీసులు ఒక్కసారిగా పిడిగుద్దులు గుద్దుతూ దాడులు చేయడం దౌర్జన్య పాలన అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు హస్టల్స్, గురుకులాలకు నోట్ పుస్తకాలు ఇవ్వలేదని సోంత భవనాలు లేకుండా గురుకులాలు చాలి, చాలని సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. నాణ్యమైన భోజనం, కెజిబివిలు, మోడల్ స్కూల్స్ లో టీచర్స్ లేరని రాష్ట్రంలో 24 వేల టీచర్స్ ఖాళీలు భర్తీ చేమడంలేదని అన్నారు. లక్షల రరూపాయలు ఫీజులు, డోనేషన్ల పేరుతో దోచుకుంటున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తోపాటు ఇతర స్కూల్లపై చర్యలు తీసుకోవాలని వార్యార్థి సంఘాల నాయకులను ఇబ్బందులకు గురి చేసిన యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిబాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి పూర్ ఖాన్, మహేష్, రంజిత, యశ్వంత్, వంశీ, సుక్రిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ సంక్షేమానికి బిజెపి పాత్ర వహిస్తుంది: జె.ఎస్.ఆర్

**ప్రతి మండల రిపోర్టర్ కు 10 లక్షల ఇన్సూరెన్స్**



**భీమదేవరపల్లి జూలై13 ప్రభాతవార్త:**
జర్నలిస్టు సంక్షేమానికి బిజెపి పాత్ర వహిస్తుందని బిజెపి సీనియర్ నాయకులు జెఎస్ఆర్ హామీ ఇచ్చారు. గురువారం హుస్నాబాద్ బియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు జనపరెడ్డి సురేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల మోడీ జహిరంగ సభతో బిజెపి పార్టీ ఊపందుకుందని కుటుంబ పాలనతో తెలంగాణకు ప్రజలకు నష్టం కలిగిందని తెలంగాణ ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు కనీసం ఇళ్లస్థలాలు ఇవ్వకపోవడం స్థానికి ఎమ్మెల్యే అనమర్ధలకు చిహ్నమని మండల ప్రతి రిపోర్టర్కు పది లక్షల ఇన్సూరెన్స్ భవిష్యత్తులో జర్నలిస్టులను ఆదుకిని వారికి నివేషణ స్థలాలు ఇళ్లను కూడా మంజూరు చేయుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృధ్విరాజ్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఊసకోయల ప్రకాష్, జి ఎస్ ఆర్ యువసేన కార్యకర్తలు నరేందర్ రెడ్డి, ప్రభాస్ హరీష్ తదిదతరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి సిబ్బందికి సంఘీబావం

**మద్దతు తెలిపిన తెలిపిన భాజపా నేతలు**

**హసన్‌పర్తి జూలై13 ప్రభాతవార్త:**
తెలంగాణ గ్రామపంచాయతి రాష్ట్ర జెఏసి వర్కర్స్ ఎంప్లాయిస్ కారోబార్స్, బిల్ కలెక్టర్స్, వాటర్మెన్స్, డ్రైవర్స్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఎంపిడివో కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో భాజపా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావుపద్మ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతి సిబ్బంది చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని వారికి న్యాయపరమైన వేతనాలు అందించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్వందించనిచో నిరసన దీక్షలు ఉద్రీక్తం చేయవలసి వస్తుందని బిజెపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా ప్రదాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, మహిళా మోర్చ కార్యదర్శి గరిగె మాదవి, సీనియర్ నాయకులు ఆలేటి సత్య ప్రకాష్, బోడ సారంగపాణి, ఉప్పుల సురేందర్, దాది మదుసుదన్, శ్రీరామోజు వేణుచారి, నంద రవితేజ, గుడైరి రమేష్ పాల్గొన్నారు.






# యంధ్రయాన్ 3 విజయవంతం కావాలి

**ఎవివి కళశాల ప్రిన్సిపాల్ డా.భుజెందర్ రెడ్డి**



**వరంగల్ జూలై 13 ప్రభాతవార్త:**
భారత దేశం శాస్త్రజ్ఞులు నిర్వహించే మూడవ చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఎవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కమాన్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కళాశాల ప్రిన్సిపాల్ డా,ఎ భేజెందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం అత్యంత ప్రతాష్టాత్మకంగా నిర్వహిస్తున్న దేశ శాస్త్రజ్ఞులు చంద్రుని గగన తలంపై పరిశోధన చేస్తున్న చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావాలని ప్రతి బారతీయుడు కోరుకోవాలని అన్నారు. భారతదేశం ప్రపంచ ధేశాలకు ఐటి, టెక్నాలజీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్.సంజీవ, డా.అనిత, డా.శ్రీధర్ జి.శ్రీనివాస్. శ్రీమతి, స్వప్న, చండీశ్వర్, డా.సుధాకర్ సీనియర్ వాలంటీర్లు అశోక్, కార్తీక్, పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మచైర్మన్ చంద్రమోహన్ జన్మదిన వేడుకలు



**హసన్‌పర్తి జూలై13 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో హన్మకొండ జిల్లా ఆత్మచైర్మన్ కందుకూరి చంద్రమోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేకే కట్ చేసి పండ్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలకు పిఎసిఎస్ డైరెక్టర్ వీసం కరుణాకర్ రెడ్డి, ఎర్ర గట్టుగుట్ట దేవస్థానం డైరెక్టర్ కాల్వ శ్రీనివాస్, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ డైరెక్టర్లు పాడి గణపతి రెడ్డి, గొర్రె చిన్న రమేష్ మాటేటి కుమారస్వామి, ఎస్టి సుధాకర్, ఎలక రాజ్ కుమారస్వామి, ఉచిత సుధాకర్, పప్పుల కుమారస్వామి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగే మురళి, పోతరాజు ప్రభాకర్, జన్ను కిషన్, మేకల శోభన్, ఎస్ టి కృష్ణ, గుండ వేణి మురళీకృష్ణ, తోట కృష్ణమూర్తి, తలకోక్కుల మల్లయ్య, మేకల రమేష్, గడిపి బిక్షపతి, పిట్టల నరేష్, శీలం జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిదిగా ఉదయ్ కిరణ్



**మామునూర్ జూలై13 ప్రభాతవార్త:**
వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునుర్ కు చెందిన అంబాల ఉదయ్ కిరణ్ ను నియమిస్తూ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరరూరి రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా షన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నియామక పత్రాన్ని ఉదయ్ కిరన్ కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జనగామ వార్త

# బాయిల్డ్ రైస్‌మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



*జనగామ రూరల్, జూలై 13 (ప్రభాతవార్త) :* గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ మండలంలోని పెద్దపహాడ్ గ్రామం, చంపక్‌హిల్స్ వద్దగల దేవి బాయిల్డ్‌రైస్ మిల్లును గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ 2022-23, రబీ 2022-23కి సంబంధించి దిగుమతి అయిన ప్యాడి వివరాలు పరిశీలించారు. అనంతరం వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి ఎం.రోజారాణి, సివిల్‌సప్లయ్ జనగామ డిటీ పౌరసరఫరాల శాఖ తదితరులు పాల్గొన్నారు.

## రూ.399లకే పోస్టల్ పదిలక్షల ప్రమాదబీమా..!

*జనగామ టౌన్, జూలై 13 (ప్రభాతవార్త) :*



ప్రజలకోసం తపాలాశాఖ తరుపున పదిలక్షల ప్రమాద బీమా పాలసీల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిందని తపాలాశాఖ సహాయ పర్యవేక్షకులు రమాదేవి మూల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో 10లక్షల ప్రమాదబీమా పాలసీలు చేయుటకు పట్టణ ప్రజలకోసం ప్రత్యేక ప్రమాద బీమా పాలసీల శిబిరం జనగామ హెడ్‌పోస్టాఫీసులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈశిబిరాన్ని అర్హులైన పట్టణ ప్రజలు వయసు 19సంవత్సరాల నుంచి 65సంవత్సరాల లోపు ఉన్నవారు చేసుకోవచ్చునని, 10లక్షల తపాలశాఖ ప్రమాద బీమా పాలసీల సంవత్సరం ప్రీమియం కేవలం అతితక్కువ రూ.399లకే ఉన్నదన్నారు. ఈ పాలసీ చేసుకుని జనగామ పరిసరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తిగల వారు ఆధార్‌కార్డు, సొంత మొబైల్, ఈమెయిల్ ఐడీ, రూ.399లతో వ్యక్తిగతంగా రావాలని, నామినేషన్ వివరాలు ఉంటే చాలునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్‌సింగ్, సీనియర్ మేనేజర్ ఐపీపీబీ బ్రాంచ్ అండ్ చామల రాజేష్‌రెడ్డి, మేనేజర్ ఐపీపీబీ తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

*బచ్చన్నపేట, జూలై 13 (ప్రభాతవార్త) :*



ఇటీవల ప్రమాదవశాత్తు బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన బండికింది నరసింహులు కరెంట్‌షాక్‌తో మృతిచెందాడు. వారికి బీఆర్ఎస్‌పార్టీ సభ్యత్వం ఉన్నందున వారి కుటుంబ సభ్యురాలు బండికింది లావణ్యకు పార్టీ ఇన్సూరెన్స్ కింద రెండులక్షల విలువైన చెక్కును బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బావండ్ల కృష్ణంరాజు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, బసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, సంతోష్‌రెడ్డి, జంగిడి సిద్దులు, వంగపల్లి శేఖర్‌రెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*పాలకుర్తి, జూలై 13 (ప్రభాతవార్త) :* అమెరికాలోని ఫిలడెల్ఫియాలో గల పెన్సిల్వేనియా కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన తానా సభలకు వెళ్లి స్వదేశానికి తిరిగి వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, టీఆర్ఎస్‌వీ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, టీఆర్ఎస్‌వీ నాయకులు జోగు కృష్ణ, కోడం సాయిరాం, కుమారస్వామి, మహేష్, అనిల్ ఉన్నారు.

## రేవంత్‌రెడ్డి తక్షణమే మాటలను వెనక్కితీసుకోవాలి

*కొడకండ్ల, జూలై 13 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో, రామవరం, ఏడునూతుల, లక్ష్మక్కపల్లి, మొండ్రాయి గ్రామాల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షులు సిందె రామోజీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ముందు విద్యుత్‌పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిని తక్షణమే మాటలను వెనక్కి తీసుకోవాలని గ్రామాల్లో నిరసన వ్యక్తంచేసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తంచేశారు. స్థానిక గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలపార్టీ సీనియర్ నాయకులు మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జేసీబీతో రోడ్డుకు ఇరువైపుల చెట్ల తొలగింపు

*జఫర్‌గఢ్, జూలై 13 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలోని నల్గొండ క్రాస్‌రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్ల వలన ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారినా చెట్లను తన సొంత ఖర్చులతో రెండు జేసీబీతో చెట్లను జఫర్‌గఢ్ ఆర్ఎంపీ డాక్టర్ రత్నాకర్‌రెడ్డి తొలగించారు. ఈసందర్భంగా గత కొన్ని రోజులుగా దివిటిపల్లి ఓబులాపూర్ రోడ్డు డ్యాం నుంచి నల్లబండ వరకు దట్టంగా రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుమ్మచెట్ల వలన ప్రజలు ఇబ్బందిపడడం జరుగుతుందని, నిత్యం ప్రజలు ఇబ్బంది పడడం చూసి చెట్లవలన ప్రజలకు ప్రమాదం జరుగుతుందని గమనించి సొంత ఖర్చులతో జేసీబీలతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించగా వాహనదారులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం సైతం వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బండప్రకాష్‌ను కలిసిన గ్రామశాఖ ముదిరాజ్ అధ్యక్షులు

*చిల్పూర్, జూలై 13(ప్రభాతవార్త) :*



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ ముదిరాజ్ అధ్యక్షులు పిట్టల కిష్టయ్య, గ్రామ సొసైటీ అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు బండప్రకాష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేసిన అభినందనలు తెలియచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ అధ్యక్షులు జంగిడి కుమారస్వామి, నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం వెనకకు తీస్తుండగా హమాలీకార్మికుడు మృతి

*చిల్పూర్, జూలై 13 (ప్రభాతవార్త) :*



డీసీఎం వెనకకు తీస్తుండగా ప్రమాదవశాత్తు ఒక హమాలీ కార్మికుడికి తగిలి మృతిచెందిన సంఘటన మండలంలోని వెంకటాద్రి పేట ప్రభుత్వ పాఠశాల వద్ద జరిగినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలోని శివునిపల్లి గ్రామానికిచెందిన పిట్టల అశోక్(36) గురువారం మధ్యాహ్నం వెంకటాద్రిపేట గ్రామంలో ప్రభుత్వ స్కూల్ లో మధ్యాహ్న భోజనం బియ్యంసంచులు దింపడానికి వచ్చి డీసీఎం వెనకవైపు ఉండి సైడ్ చెప్పుతుండగా ఒక్కసారిగా డీసీఎం వెనకకు రావడంతో అశోక్‌ను డీసీఎం తాకి పాఠశాల ప్రహరీగోడ డీసీఎం బంపర్ మధ్య పడి ఇరుక్కోవడంతో అశోక్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఏఎస్ఐ జీవన్‌కుమార్, కానిస్టేబుల్ యాదగిరి, చారి, వీరన్న సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అశోక్ మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. కాగా, అశోక్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బండారి రాజ్‌కుమార్

*చిల్పూర్, జూలై 13 (ప్రభాతవార్త) :*



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికిచెందిన బండారి రాజ్‌కుమార్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షులు మోడ రాజు ఉత్తర్వులుజారీచేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులు, పద్మశాలీ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. చేనేత కార్మికులందరికి బీసీ బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. తనకు పదవీ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చింతకింది కృష్ణమూర్తికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అందమైన చేతివ్రాత అందరికి సాధ్యం

*బచ్చన్నపేట, జూలై 13 (ప్రభాతవార్త) :* అందమైన చేతివ్రాత రాయడం అందరికీ సాధ్యమేనని ప్రముఖ చేతివ్రాత నిపుణుడు, చేర్యాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతపురి గణేష్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం బచ్చన్నపేట ఉన్నతపాఠశాల విద్యార్థులకు గణేష్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. పాఠశాలలోని తెలుగు, ఇంగ్లీష్, హిందీ మూడు భాషలలో చేతివ్రాత నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు గాను శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ అందమైన దస్తూరి ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసం, మనోనిబ్బరం పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా చదువుపట్ల శ్రద్ధ కలుగుతుందన్నారు. ఈసందర్భంగా గణేష్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నీలం వేణు, ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం గొట్టె కనకయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతిపాలన కొనసాగిస్తున్న కేసీఆర్



*జనగామ, జూలై 13 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో విద్యాలయాల పరిస్థితి ఏవిధంగా ఉందో హిమాన్సు వాళ్ల తాత కేసీఆర్‌కు వివరించడం అభినందనీయమని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు, మాజీ ఎంపీ ధరావత్ రవీందర్‌నాయక్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధరావత్ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మనుమడు హిమాన్షును తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని, ఎందుకంటే రాష్ట్రంలో విద్యాలయాల పరిస్థితి ఏవిధంగా ఉందో హిమాన్షు వాళ్ల తాతకు తెలియచేయడంపట్ల అని తెలిపారు. సీఎంను చెప్పుతో కొట్టాలని కొట్టిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న స్కూళ్ల పరిస్థితిని వివరించాలన్నారు. రాష్ట్రంలో ఒక అవినీతి అరాచక పాలనను కేసీఆర్ సాగిస్తున్నారని వారు ఆరోపించారు. బంగారు తెలంగాణను కాస్తా తాగుబోతుల తెలంగాణ చేసిందని, రాష్ట్రంలో విద్య ఉచితంగా కేసీ టు పీజీ ఇవ్వాల్సి ఉంగా రాష్ట్రంలో వైన్‌షాపులను ఎక్కువగా పెట్టి ఈ రాష్ట్రంలో తాగుబోతుల మీద ఉన్న శ్రద్ధ చదివే విద్యార్థుల మీద లేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారని వారి ఉద్యోగ కల్పనకై కేసీఆర్ దగ్గర ఎలాంటి స్కీములు లేవని, కులాల వారిగా స్కీములు పెట్టి ఎలక్షన్లు రాగానే దొంగమాటలు చెప్పి ఓట్లు దోచుకునే ప్రయత్నం వారు చేస్తున్నారన్నారు. సమావేశంలో బానోతు రామ్‌కోటినాయక్, శివరాజ్ యాదవ్, నారాయణ, కీర్తి నర్సయ్య, తిరుపతి, మధు, నరేష్ పాల్గొన్నారు.

# అర్హులైన వారికి మాత్రమే డబుల్‌బెడ్ ఇండ్లు



*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 13 ప్రభాతవార్త :*

అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్ ఇండ్లు అలాగే ఇండ్ల స్థలాలు ఇస్తామని తహసీల్దార్ లావుడ్య పూల్‌సింగ్ చౌహాన్ అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామానికి మంజూరైన 30డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు రెండవ గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మొదటి గ్రామసభలో వచ్చిన సుమారు 40మంది అభ్యంతరాలను విచారణ చేయడం జరిగిందన్నారు. అందులో మొత్తం 30పేర్లను గ్రామసభ నందు ఎంపికచేసి గ్రామసభలో వారిపేర్లను చదివి వినిపించడం జరిగిందన్నారు. అదేవిధంగా సర్వే నంబర్ 175లోగల మూడు ఎకరాల భూమి అలాగే సర్వే నంబర్ 700లోగల 3.18ఎకరముల ప్రభుత్వ భూమిలో అర్హులైన 97మంది లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించామన్నారు. అందులో సుమారు 30దాకా అభ్యంతరాలు తెలియచేస్తూ దరఖాస్తులు రావడం జరిగిందని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను మరల పరిశీలించి విచారణ జరిపి తిరిగి ఒక వారం రోజుల గడువు లోపల తిరిగి గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల పేర్లు ప్రకటిస్తామని తహసీల్దార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఉప సర్పంచ్ రామచందర్, ఎంపీటీసీ రజాక్ యాదవ్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, పంచాయతీ సెక్రటరీ జేసుమని, వీఆర్ఏ శ్రీనివాస్, వార్డుసభ్యులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పశుగ్రాసాల పెంపకంపై అవగాహన

*లింగాలఘణపురం, జూలై 13 ప్రభాతవార్త :*

పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కళ్లెం గ్రామంలో పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పవువైద్యాధికారి మాట్లాడుతూ పశుగ్రాసాల సాగులో మెళకువలు, పాలదిగుబడి పెంపుదలతో ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ ఎస్.నేహా మాట్లాడుతూ పాతర గడ్డి తయారీ విధానం, ఎండుగడ్డి నిల్వచేసే విధానం ప్రాముఖ్యతను, చాఫ్ కట్టర్ ఉపయోగించడం వల్ల పశుగ్రాసాల వృధాను తగ్గించవచ్చుని తెలియచేశారు. లింగాలఘణపురం పశువైద్యాధికారి డాక్టర్ ఎ.అనిత మాట్లాడుతూ ఏవార్షిక, బహు వార్షిక పప్పుజాతిరకాల పశుగ్రాసాల సాగుపై అవగాహన కల్పించారు. డాక్టర్ భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి మల్లేశం, జిల్లా పశువైద్య, పవుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్.మనోహర్, విజయ డైరీ చైర్మన్ నకీర్త శ్రీను, ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ కొండబోయిన సత్తయ్య, స్థానిక పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఐటీసీ ప్రజల ప్రాణాలకు భరోసానిచ్చే ఆసుపత్రిని నిర్మించాలి

*అశ్వాపురం,జులై13,ప్రభాతవార్త.*

బూర్గంపాడు మండలం సారపాకలో ఐటీసీ పేపర్‌బోర్డ్స్ లిమిటెడ్ 8వ ప్లాంట్ విస్తరణలో భాగంగా నేడు చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణలో కలుషిత ప్రాంతాల ప్రజల ప్రాణాలకు,ఆరోగ్యాలకు భరోసానిచ్చే ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ ఇవ్వాలని తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం ఆయన పార్టీ జిల్లా నాయకులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి,పిప్పళ్ల శ్రీనివాస్‌తో కలసి విలేకరులతో మాట్లాడుతూ ఐటీసీ పిఎస్‌పిడి ప్లాంట్ విస్తరణలో కలుషిత ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని, ఐటీసీకి అనుబంధంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధఙ అవకాశాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

## దమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగితే కఠినచర్యలు

*పినపాక,జులై13,ప్రభాతవార్త*

వానాకాలం వరినాట్లు సమీపిస్తున్న నేపథ్యంలో దమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగే ట్రాక్టర్ల ఓనర్లు,డ్రైవర్లపై కఠినచర్యలు చేపడతామని ఏడూళ్ళబయ్యారం ఎస్సై ఎస్కే నాగూల్ మీరా ఖాన్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలోనూ దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు తారు రోడ్లు ఎక్కవద్దని,తప్పని పరిస్థితిలో దమ్ముచక్రాలకు పట్టాలు అమర్చుకొని ఒకప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్ళాలని,పొలంలో నుండి తారు రోడ్డు ఎక్కక ముందే ట్రాక్టరు దమ్ముచక్రాలను మట్టిలేకుండా శుభ్రపరచాలని,అతిక్రమిస్తే చర్యలు చేపడతామని తెలిపారు.

# పాలకుర్తి వార్త

## తప్పించుకున్న విద్యార్థులను పట్టుకున్న పోలీసులు

*బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :*



బుధవారం పడమటికేశ్వాపూర్ స్కూల్ నుంచి తప్పించుకపోయిన విద్యార్థులను 24గంటల్లోనే పోలీసులు క్షేమంగా వెతికి పట్టుకున్న ఘటన బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికిచెందిన ముగ్గరు విద్యార్థులు గీత అశోక్, రమేష్, ఎర్నిత్‌కుమార్‌లు బుధవారం పాఠశాలనుంచి తప్పించుకుని పోయి గురువారం హైదరాబాద్ బోయినిపల్లి మార్కెట్‌లో దొరికారు. వీరు పడమటికేశ్వాపూర్ జాక్సన్ మిషన్‌స్కూల్‌లో చదువుకుంటున్నారు. హైదరాబాద్‌కు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇదే పాఠశాలలో పనిచేస్తూ పిల్లలతోపాటు పాఠశాలలోనే నివాసం ఉంటున్నారు. ఏమైందో కాని బుధవారం ఉదయం ముగ్గరు పాఠశాల వెనుక ఉన్న గోడ దూకి పారిపోయారు. ఈవిషయాన్ని బాధిత వ్యక్తులు బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారు విద్యార్థులకోసం గాలింపు చరనయలు ప్రారంభించి తెలిసిన సమాచారం మేరకు బోయినపల్లిలో ఉన్నట్లు కనుక్కొని అక్కడికి వెళ్లి పట్టుకున్నారు. పరారైన విద్యార్థులను పట్టుకున్న పోలీసులను పలువురు అభినందించారు.

## కళ్లకు గంతలు కట్టుకుని జీపీ కార్మికుల నిరసన

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 13 ప్రభాతవార్త :*

తమ సమస్యలు తీర్చాలంటూ గ్రామపంచాయతీ కార్మికులు డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 8వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా జీపీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా జీపీ కార్మికుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు గూడురు భాస్కర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత కొన్నేళ్లుగా చాలి చాలని జీతాలతో బతుకీడుస్తున్నారని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. వారిని పర్మినెంట్ చేసి గౌరవ వేతనం కింద నెలకు 19వేల వేతనం చెల్లించాలన్నారు. జీవోనంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే కారోబార్, బిల్ కలెక్టర్లను, సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీపీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమసమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది కొడెపాక శ్రీనివాస్, కందాలోజు రాజు, ఎండి.సలీం, జగన్నాధం, నాగరాజు, చిరంజీవి, రామచందర్, కాసాని పెద్దలు, లాజర్ బోసు, రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం

రాయపర్తి, జూలై 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతన ఓటర్ నమోదు కార్యక్రమంపై వివిధ గ్రామాలకు చెందిన బూత్ లెవల్ అధికారులతో తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, వివిధ గ్రామాలకు చెందిన బిఎల్వోలు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాల ఎంపిక పోటీలు వాయిదా

కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర క్రీడల పాఠశాలలో 4,5 తరగతుల్లో ప్రవేశాల కోసం జరగాల్సిన జిల్లా స్థాయి ఎంపికలను వాయిదా వేస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ప్రకాశం స్టేడియంలో జరగాల్సిన ఈ ఎంపికలు వర్షం కారణంగా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఈ ఎంపికలను 19వ తేదీన బాలురకు, 20వ తేదీన బాలికలకు పోటీలు ఉంటాయని, ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

పాల్వంచ, జూలై 13 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లికి గురువారం సువర్ణ పుష్పార్చన చేశారు. అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, గంధం వెంగళరావులు పాల్గొన్నారు. ఈ నెల 16న ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పోడుభూముల పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలి

పాల్వంచ, జూలై 13 - ప్రభాతవార్త:

పోడు భూముల పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్క రైతుకు పోడు పట్టాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలని సేవాలాల్ సేన కోర్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏఎంసీలో జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాలాల్ సేన సంఘం పోరాట ఫలితంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు భూములకు ప్రతీ ఎకరాకు సర్వే చేసి అందులో అరకొర భూములను పట్టాలు చేసి ఇచ్చారు కాబట్టి ప్రతీ రైతు పేరు మీద ఎంత అయితే భూమిని సర్వే చేశారో ఆ భూమి మొత్తం ప్రతీ రైతుకు పోడు పట్టా చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుగులోత్ భద్రు నాయక్, లావుడ్యా వెంకటేష్ నాయక్, మాలోత్ పూల్‌సింగ్ నాయక్, బానోత్ నాగరాజు నాయక్, ధరావత్ కృష్ణ నాయక్, హుస్సేన్ నాయక్, సీతారాం నాయక్, పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ సాధికారిత సాధిద్దాం!

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్**



పరకాల, జూలై 13, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో బీసీలు రాజకీయ సాధికారత సాధించడానికి ఈ నెల 15న హైదరాబాద్‌లో జరిగే బీసీ రాజకీయ ప్లీనరీకి బీసీలందరు కలిసి రావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అమరధామంలో బీసీ రాష్ట్ర నాయకుడు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేషంగౌడ్ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ ప్లీనరీ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి కృష్ణగౌడ్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపాదికన అసెంబ్లీ టికెట్లు ఇస్తామని చెప్పకుండా బీసీ డిక్లరేషన్, బీసీ బందు అంటూ రాయితీలు ఇస్తే సహించేది లేదన్నారు. బీసీలు రాయితీలతో రాజీ పడకుండా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సీఎంపీఠం అజెండాగా బీసీ రాజకీయ ఉద్యమాన్ని మొదలు పెడతామని తెలిపారు. అందుకోసమే బీసీ రాజకీయ ప్లీనరీ ఏర్పాటు చేశామని ప్లీనరీని అందరు విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు మోసం చేసే పార్టీలను ఎండగట్టి రాజకీయ చైతన్యం రగిలించడానికి ఈ ప్లీనరీని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్లీనరీలో చర్చించిన అనంతరం అవసరమైతే బీసీలకు కూడా ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. బీసీల రాజకీయ సంఘటిత శక్తిని చాటి చెప్పడానికి వచ్చే 2023 ఎన్నికలు బీసీ ఎజెండాగా జరగనున్నాయని, బీసీలు ఆశించే స్థాయి నుండి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగడానికి ఈ ప్లీనరీ ఉపయోగపడుతుందన్నారు. పార్టీలకతీతంగా జరిగే ఈ ప్లీనరీలో వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని రవిగౌడ్ బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్యయాదవ్, బచ్చు ఆనందం, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, బుర్ర దేవేందర్, రాజమొగిళి, చిర్ర సారంగపాణి, బీసీ సంక్షేమ సంఘము జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో అవకాశాలు -సహకారంతో అభివృద్ధి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :



అవగాహనతో అవకాశాలు -సహకారంతో అభివృద్ధి అని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ గురువారం గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫోరం "వారి" ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కాలర్షిప్స్ 2023-24 ఆవిష్కరణ కార్యక్రమం, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించగా ఆయన గుగూల్ మీట్ ద్వారా ఆన్‌లైన్‌లో ముఖ్యఅతిథిగా విచ్చేసి విశ్వవిద్యాలయ పరిధిలో ఎంపిక చేసిన కళాశాల ప్రిన్సిపాల్స్ ప్రసంగించారు. తెలంగాణ విద్యార్థులలో కాన్ఫిడెన్స్‌ను కలుగచేసే వారు విదేశీ విద్యను అభ్యసించే విధంగా శిక్షణ చేయడంలో కెరీర్ కౌన్సిలింగ్‌లో గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫోరం కృషి చేయడం అభినందనీయం అన్నారు. విద్య అంతర్జాతీయకరణలో భాగంగా ఈ ప్రయత్నం అభినందనీయం అన్నారు. విదేశీ విద్య అర్హత పరీక్షలో భిన్నమైన శిక్షణ ముఖ్యంగా ఆంగ్ల భాషపై పట్టు ప్రావీణ్యం అవసరం అన్నారు. ఈ అవకాశాలు గ్రామీణ విద్యార్థులకు అందాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ న్యాక్ ఎప్లస్ ర్యాంకింగ్ నేపథ్యంలో విద్యార్థులకు మరిన్ని సేవలు, కెరీర్ పరంగా అవకాశాలు, విదేశీ ఉన్నత విద్యకు మార్గాలు, విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు, సంయుక్త పరిశోధనలు, కేయూ విదేశీ యూనివర్సిటీల మధ్య విద్యార్థి మార్పిడిలు, ఇతర సంస్థల సహకారం కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫోరం వారి సహకారంతో నిర్వహించు ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కాలర్షిప్ 2023-24 కొరకు విశ్వవిద్యాలయ పరిధిలో వివిధ కోర్సులలో 329డిగ్రీ కాలేజీలు ఉండగా 132కాలేజీలను ఎంపిక చేసినట్లు, 250మంది విద్యార్థులుస్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉందని, ఈ దిశలో ప్రిన్సిపాల్‌లకు అవగాహన కల్పించి విద్యార్థులు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ అధ్యక్షత వహించిన రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అకాడమిక్ పరంగా తెలంగాణ రాష్ట్రంలోనే ముందు ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇందులో కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను అధ్యాపకులను, విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యక్రమానికి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ విభాగ ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.వీణ సంయోజకులుగా వ్యవహరించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని పలు కళాశాల ప్రిన్సిపాల్స్, పలువురు బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేసీఆర్

**- పేదలను విద్యకు దూరం చేసే కుట్రలు చేస్తున్న పాలకులు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను సీఎం కేసీఆర్ భ్రష్టు పట్టిస్తున్నాడని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో వివిధ రాష్ట్రాలు విద్యారంగానికి 15 శాతానికి పైగా నిధులు కేటాయిస్తుంటే రాష్ట్రంలో మాత్రం కేవలం 6 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ బహుజన బిడ్డలను విద్యను దూరం చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మన ఊరు మన బడి గురించి గొప్పలు చెప్పుకుంటూ మసిపూసి మారేడు కాయ చేస్తున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యకు బడ్జెట్‌లో 20 శాతం కేటాయింపులు ఉండాలని కొఠారి కమీషన్ సూచిస్తే 9 ఏండ్లుగా బడ్జెట్‌లో కేవలం 6 శాతం నిధులను మాత్రమే కేటాయిసునతన్నారని, 9 ఏండ్లలో స్కూళ్లలో మౌలిక సదుపాయాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వం విద్యను పరిరక్షించి ప్రైవేట్ విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, వంగా రవిశంకర్, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్ పాల్గొన్నారు.

# బిసిలకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

బిసిలకు లక్ష సాయానికి కేవలం 400కోట్లు మాత్రమే కేటాయించడం బిసిలకు అన్యాయం చేయడమే అని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. గురువారం స్థానిక పూలే విగ్రహం ఎదుట సంఘం నాయకులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలకు లక్షసాయం పథకంలో రాష్ట్రం మొత్తం 5.20లక్షల ధరఖాస్తులు రాగా ప్రభుత్వం కేవలం 400కోట్లు మాత్రమే కేటాయించి బిసిలను బిచ్చగాళ్లలాగా చూస్తుందని, ఇంకెంతకాలం బిసిలను మోసగిస్తుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బిసిలను మోసగించే అంకానికి ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఎందరో విద్యార్థులు, మేదావుల బలిదానాల వల్ల ఏర్పడ్డ




తెలంగాణలో బిసిల బ్రతుకులు బిచ్చగాళ్లకంటే అధ్వన్నంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కింద 5200కోట్లు కేటాయిస్తేనే అందరికి లబ్ధిచేకూరుతుందన్నారు. బ్రతుకుదెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారంతా వ్యయప్రయాసాలకోర్చి ధరఖాస్తు చేసుకున్నారని, కూలీనాలి చేసుకునే నిరుపేదలు సైతం పక్షంరోజులు పని బంద్‌చేసి రాత్రిపగలు తేడాలేకుండా తహశీల్దారు కార్యాలయాల చుట్టూ తిరిగి ధరఖాస్తు చేసుకున్నారని, గడువు పొడగింపు లేక లక్షల మంది ధరఖాస్తుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 400కోట్లు ఎవరికి ఇస్తారని ప్రశ్నించారు. ఇదంతా కేవలం అధికారపార్టీలో పనిచేసే వారిని బాగుచేసే కుట్రలో బాగమే అన్నారు. ఈ పథకంలో ధరఖాస్తు చేసుకున్న అందరితోపాటు అన్నిబిసి కులాలకు వర్తింపజేయాలని అన్నారు. బిసిలోని అన్నివర్గాల ప్రజలు సమిష్టిగా తమహక్కుల సాదనకై నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు గుంజె హన్మంతు, నలమాస విక్రంగౌడ్, తోట సురేష్, బొనగిరి ఉపేందర్, ఆవేత్‌పటేల్, చంద్రశేఖర్, సాయికుమార్, వీరన్న, శ్రీనివాస్, విష్ణు, సురేష్, రాజు, భాస్కర్, మూర్తి, మల్లేష్, బాలరాజు, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## 16న ప్రతిభా పురస్కారాలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై13, ప్రభాతవార్త



ఈ నెల 16న స్థానిక గంగపుత్ర భవన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాయీ బ్రహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వై.కృష్ణప్రసాద్ తెలిపారు. అర్హులైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేస్తామన్నారు. ప్రతిభ కనబర్చిన, నాయీ బ్రహ్మణుల్లో ఉన్నతులుగా ఎదిగిన వ్యక్తులచే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, దయానంద్, యాకయ్య, సురేష్, వీరభద్రం, దుర్గయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మహబూబాబాద్ రూరల్, జూలై13, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకునిరసనగా బిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశానుసారం మండలంలోని అమనగల్ గ్రామంలో రెవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రైతులకు వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీను, నాయిని రంజిత్, చిట్యాల జనార్ధన్, సుదగాని మురళి, అశోక్, శంకర్, శివ, గోపి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి



మరిపెడ, జూలై13, ప్రభాతవార్త


రాబోయో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని 33కెవి సబ్‌స్టేషన్ ముందు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అతని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లలో రైతుల పక్షపాతిగా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్‌పార్టీ రైతువ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ద్వజమెత్తారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూఉంటే రేవంత్‌రెడ్డి రైతులకు కేవలం మూడుగంటల విద్యుత్ సరిపోతుందని అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అమెరికాలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రైతాంగంపై ఉన్న కపటతల్లి ప్రేమ దుర్బుద్ధిని స్పష్టం చేశాయన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ రైతులకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ సుజాతవెంకన్న, పరుశురాములు, స్రవంతిభద్రయ్య, కౌసల్యగణేష్, లలితావెంకటేశ్వర్లు, పద్మబిక్షం, శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు మక్సుద్ హుస్సేన్, నాయకులు బాలాజీ, శ్రీనివాస్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతువ్యతిరేక పార్టీ కాంగ్రెస్



కురవి, జూలై13, ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24గంటల విద్యుత్ అవసరం లేదంటూ చేసిన వ్యాఖ్యల్లోనే కాంగ్రెస్‌పార్టీ దుర్బుద్ధి బయటపడిందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని జగ్యతండా, మోగిలిచెర్ల, కంచర్లగూడెం, ధరావత్‌తండా, పాతతండా, నారాయణపురం, కొత్తతండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అనేక రైతుసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. తెలంగాణ వచ్చాక రైతుల కష్టాలు తీరాయని అంతకుముందు కనీస సౌకర్యాలు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. రాబోయే ఎన్నికల్లో రైతుపార్టీ బిఆర్ఎస్ పార్టీ గెలువనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## దేశ వ్యవసాయాన్ని, స్వయం సమృద్ధిని దెబ్బతీస్తున్న మోడీ

మహబూబాబాద్, జూలై13, ప్రభాతవార్త



గడిచిన తొమ్మిదేళ్లలో భారత వ్యవసాయరంగాన్ని విశ్లేషిస్తే ప్రధాని మోడీ దేశ వ్యవసాయాన్ని, స్వయం సమృద్ధిని దెబ్బ తీస్తున్నాడని తెలం గాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదెళ్లలో మోడీ ప్రభుత్వం ప్రస్తుత 2023-24 బడ్జెట్‌ను పరిశీలిస్తే వ్యవసాయ రంగానికి, వ్యవసాయ పరిశోదనలకు, పశుసంవర్ధకశాఖకు కేవలం 2.88శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. పిఎం ప్రణామ్ పథకం పేరుతో సేంద్రియ వ్యవసాయం వైపు ప్రచారం చేస్తూ ఎరువుల సబ్సిడికి రూ.49,402 కోట్లకు కోత పెడుతున్నారని, ఇప్పటికే ఎరువుల వినియోగం శాస్త్రీయంగా పెంచకపోవడం వలన ఉత్పాదకత తగ్గుతుందని అన్నారు. కార్పోరేట్ సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాకుండా చేసి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విదానాలు రూపొందిస్తున్నాయని అన్నారు. మోడికి బుద్ధిచెప్పడానికి రైతాంగం సిద్దంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, సహాయ కార్యదర్శి పాపారావు, ఉపాధ్యక్షులు మధు, సుధాకర్, బుజ్జి, సభ్యులు కోటయ్య, తిరుపతిరావు, వెంకట్రాంనర్సయ్య, పుల్లయ్య, ప్రభాకర్‌రెడ్డి, జోగ్యనాయక్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌మీద నేను చర్చకు సిద్దం.. మీరు సిద్ధమా

### -జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్

మహబూబాబాద్, జూలై13, ప్రభాతవార్త



విద్యుత్ మీద గత రెండు రోజుల నుండి బిఆర్ఎస్‌పార్టీ చేస్తున్న ఆరోపణలకు చర్చలకు నేను సిద్దం మీరు సిద్దమా అని జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ బిఆర్ఎస్ నాయకులకు సవాలు విసిరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో పట్టణకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గణపురం అంజయ్య అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుంది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. మొదటగా ఉచిత విద్యుత్‌ను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అనేక రైతుసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలకు మా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవసరం లేదని నేను చాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నూనావత్ రమేష్, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, ఎస్టిసెల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెంకట్‌నాయక్, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, తోట వెంకన్న, కత్తి వెంకటస్వామి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

మహబూబాబాద్, జూలై13, ప్రభాతవార్త



ఈ నెల 20న జిల్లాకేంద్రానికి విచ్చే స్తున్న పాతపెన్షన్ సాధన సంకల్ప రథ యాత్రను జయప్రదం చేయాలని టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర కార్యదర్శి ఆవును రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మికాంత్, జిల్లా ఉపాధ్య క్షుడు రఫిలు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగుల సంఘం జెఎసి నాయకులు సింగం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉద్యోగి తన సర్వీసును పూర్తి చేసుకొని చివరి దశలో పదవీ విరమణ తర్వాత పెన్షన్ పొందకపోవడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో పులి దిలీప్, శ్రీనివాస్, కిషోర్ కుమార్, సుధాకర్, లావణ్య, లత, రూపావతి, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణిని కలసి మద్ధతు తెలుపాలని కోరగా మద్ధతు ప్రకటించినట్లు తెలిపారు.

# తెలంగాణలో వచ్చేది బిజేపి ప్రభుత్వమే

*సంగెం,జూలై 13, (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజేపి ప్రభుత్వమేనని పర్కాల నియోజకవర్గ బిజేపి ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల గ్రామపంచాయతీ సిబ్బంది మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో బాగంగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి సిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనంతో కేసిఆర్ ప్రభుత్వం సిబ్బంది వెట్టి చాకిరి చేయించుకుంటుందని వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని బిజేపి డిమాండ్ చేస్తూ,అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలు రెండు తోడుదొంగలేనని,రెండు పార్టీలు డ్రామాలు చేస్తున్నాయన్నారు. కేంద్రప్రభుత్వం రూ. 24వేల సబ్సిడిని రైతులకు చెల్లిస్తుందన్నారు.188కోట్ల 80లక్షలు ఎన్‌డిఆర్ఎఫ్ నిధుల ద్వార తెలంగాణ రైతులకు నష్ట పరిహారం చెల్లింపుల నిధులను మంజూరి చేసిందన్నారు.గ్రామాల అభివృద్దికి 100% కేంద్రం నిధులే అన్నారు. రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో రాబోయిది డబుల్ ఇంజన్ సర్కారే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి,వరంగల్ జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్,మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి రహీమతుల్లా నాయకులు దేవేందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి,రంగరాజు క్రిష్ణ, చేరాలు, వీరయ్య, కిషోరు, సతీష్,ముకుందం,కోటేశ్వర్,రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## విద్యుత్ అధికారులకు గిరిజనుల సమస్యలు పట్టవా ?

*నెల్లికుదురు, జూలై 13, (ప్రభాతవార్త)*



విద్యుత్ అధికారులకు గిరిజనుల సమస్యలు పట్టవా ? అని మండలంలోని రత్తిరాంతండ ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్ విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని నల్లగుట్టతండ పరిధిలోని బోజ్యతండాలో గత కొన్ని రోజులుగా సింగిల్‌ఫేజ్ కరెంట్ వైరు ఇంటిపై తెగిపడిందని విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకునే వారు కరువైయ్యారన్నారు.గతంలో కూడ ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదని,గిరిజనులంటే అధికారులకు ఇంత నిర్లక్ష్యమెందుకన్నారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈయ కార్యక్రమంలో రైతులు వెంకన్న, రమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని పండుగలా మార్చింది కేసిఆర్

*నర్సింహులపేట, జూలై 13, (ప్రభాతవార్త)*



వ్యవసాయం దండుగ అన్న వ్యవసాయ రంగాన్ని రైతులకు పండుగలా చేసింది ముఖ్యమంత్రి కేసిఆరే అని రైతు జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు తోట సురేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... .ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమంకోసం రైతు బంధు,రుణ మాఫీ,పంటలకు గిట్టుబాటు ధర, 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్,మిషన్ కాకతీయతో చెరువుల పూడికతీత,కాళేశ్వరం నీటితో చెరువులను నింపడం వంటి రైతు ఉపయోగ కార్యక్రమాలతో నేడు రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారన్నారు.రైతులు ఎల్లవేళల ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మద్దతుగా నిలుస్తారన్నారు.

## ఉపాద్యాయులు సమయపాలన పాటించాలి

*నర్సింహులపేట, జూలై 13, (ప్రభాతవార్త)*



ఉపాద్యాయులు ప్రతి రోజు పాఠశాల సమాయానికి సమయపాలన పాటించాలని మండల నోడల్ ఎచ్ఎం శ్రీలత ఉపాద్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని బొడ్కతండా,అమర్‌సింగ్ తండ,గోల్ బొడ్కాతండ,వస్రాంతండ పాఠశాలలను ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించి పాఠశాలల్లో విద్యార్థుల హాజరు,నమోదు శాతాన్ని పరిశీలించి, అడ్మిషన్ రిజిస్టర్‌కు సంబందించిన పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కరుణాకర్ రెడ్డి,సంజీవ, కృష్ణ, రామచందర్, మోహన్,సిఆర్‌పి శేషు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చాలి

### టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ డిమాండ్

*అశ్వారావుపేట రూరల్, జూలై 13 (ప్రభాతవార్త):*

అంతర్గత రహదారుల డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ డిమాండ్ చేశారు. గురువారం తెల్లవారుజామునుండి ఏకదాటిగా వర్షం పడిన నేపద్యంలో పట్టణ సమీప పేటమాలపల్లి గ్రామాన్ని వరదనీరు చేరుకుంది. కాగా గ్రామాన్ని సందర్శించిన ఆమె అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా స్థానికులు అధికారులను, పాలకులను డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి కల్వర్టులు నిర్మించమని విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని అన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు దహన సంస్కారాలు

*తొర్రూరు రూరల్, జూలై 13, (ప్రభాతవార్త)*



విద్యుత్ పట్ల రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిని వెంటనే కాంగ్రేస్ పార్టీ నుండి తొలగించాలని మండలంలోని చెర్లపాలెం, చికటాయపాలెం గ్రామాల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం దినికి నిరసనగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరితీసి దహణ సంస్కారాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు వెంటనే క్షమాపణ చెప్పి రాజకీయాల నుండి వైదొలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, సట్ల నాగలక్ష్మి, సర్పంచ్ కిరణ్, ఎంపిటిసి అనంతరెడ్డి, తండ కిష్టయ్య, వెంకన్న, అబ్బాస్, దయాకర్, కృష్ణమూర్తి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు అములపై వివక్ష

*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త) :*

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు మాలలకు సక్రమంగా చెందడం లేదని మాలలకు సమాన పద్దతి ప్రకారం తమ వాటా ఇవ్వాలని మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కాలె పుల్లయ్య డిమాండ్ చేశారు. ఇల్లెందు డివిజన్ మాల మహానాడు అత్యవసర సమావేశం గురువారం ఇల్లెందులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వాటా అమలుకై ఈనెల 14న అన్ని ఏరియాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమకు రావాల్సిన వాటాలో ప్రజాప్రతినిధులు తమకు అనుకూలంగా ఉన్న వారికే ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి దామాశ ప్రకారం మాలలకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు మండల నాయకులు గుర్రం బిక్షపతి, పట్టణ నాయకులు అబ్బూరి సునీల్, బిఎన్ గోపాల్, వేమూరి సాల్మన్‌రాజ్, మేడిపల్లి బాబూరావు, పందుగ ప్రసాద్, గూడ బాబూరావు, తోకల రవి, బండి మధు, సందా ప్రవీణ్, కార్ల జయబాబు, వీరభత్తుల నవీన్, తోకల యేసురత్నం పాల్గొన్నారు.

## అనాద పిల్లలకు ఆర్థికసహాయం

*నెల్లికుదురు, జూలై 13, (ప్రభాతవార్త)*



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన మాదరి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి తల్లితండ్రులను కోల్పోయిన అనాద పిల్లలకు రూ.10వేల ఆర్థికసహాయం అందచేసినట్లు కాంగ్రేస్ పార్టీ యువ నాయకులు,నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాదరి ప్రసాద్ కూలి పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని,దీనితో వీరి ఇద్దరు పిల్లలు అనాదలుగా నిస్సాయ స్థితిలో ఉండటం మనస్సును కదిలించిందన్నారు.ఈ క్రమంలో తనకు తోచిన చిరుసహాయం చేశామని,ప్రభుత్వం పిల్లలను ఆదుకుని హాస్టల్లలో చదివించడంతోపాటు వారు నివాసం ఉండటానికి ఇల్లు కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేఖ అశోక్, శ్రీనివాస్,మండల నాయకులు బాస్కర్‌నాయక్, స్థానిక వార్డుసభ్యులు మాదరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*పెకులపల్లి, (ప్రభాతవార్త):*

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హతిరాంనాయక్ గురువారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గత 8రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,హెల్త్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు పూల్సింగ్‌నాయక్, రాంజీనాయక్, మండల జేపీసీ చైర్మన్ మూడ్ బిచ్చు , జేపీసీ కన్వీనర్ సిరికొండల నాగేశ్వరావు, మహేష్, వీరన్న, బాలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణిని బరాబర్ రద్దు చేస్తాం..

**అవినీతి ఆరోపణలకు ఉలికి పడుతున్న బిఆర్ఎస్**

**అధికారపార్టీ రోడ్డెక్కి రచ్చ చేసిన వైనం ఎప్పుడు లేదు**

**ఉచిత విద్యుత్ వెనక స్కామ్‌పై చర్చకు సిద్ధం**

**బెల్లయ్యనాయక్**



**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూముల యజమానుల మధ్య చిచ్చు పెడుతున్న ధరణిని బరాబర్ రద్దు చేస్తామని ఎఐసిసి ఆదివాసీ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ధరణి కారణంగా రైతు కుటుంబాలు కష్టపడి సంపాదించుకొని ఏళ్లతరబడిగా సాగు చేసుకుంటున్న భూముల విశయంలో తగాదాలు మొదలయ్యాయన్నారు. వారసత్వ ఆస్తులను బదిలీ చేయించుకోలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు పంపిణి చేసిన 25 లక్షల ఎకరాలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి అసైన్డ్ భూముల పేరుతో వాటిని అడ్డగోలుగా గుంజుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ భూములన్నింటికీ పట్టాలిస్తామన్నారు. లేకుంటే దమ్ముంటే ఈ ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఉచిత విదు యత్తు పేరుతో రాష్ట్రంలో కొనసాగుతున్న స్కాంపై పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికాలో జరిగిన ఎన్ఆర్ఐల మీటింగ్‌లో మాట్లాడిన దానిని సరిగా అర్థం చేసుకోకుండా దానిని వక్రీకరించి రచ్చ చేస్తున్నారన్నారు. అధికార పార్టీ వారే రోడ్లెక్కి ధర్నాలు చేయడం, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం కావడం హాస్యాస్పదమన్నారు. తమ అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునే క్రమంలో ప్రజలను పక్కదారి పట్టించడం కోసమే బిఆర్ఎస్ ఈ హడావిడి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో వినియోగానికి సరిపడ విదు యత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ప్రభుత్వ కంపెనీల వద్ద ఉన్నప్పటికీ దానిని క్రమంగా తగ్గిస్తూ ఉచిత కరెంట్ సాకుతో ప్రైవేటు కంపెనీల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. వేల కోట్ల రుపాయల ముడుపుల కోసమే ఈ తంతు నడుపుతున్నది నిజం కాదా అని బెల్లయ్యనాయక్ ప్రశ్నించారు. ఈ స్కాంను కాపాడుకోవడానికి ఇరవయ్యేళ్ల క్రితం పదవీవిరమణ చేసిన అధికారి సేవలను ఇప్పుడు వినియోగించుకోవడం వెనక ఆంతర్యం అది కాదా అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఖచ్చితంగా 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుందని, పరిశ్రమలకు అమ్ముకోబోదని అన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను అన్ని వనరులు అనుకూలంగా ఉన్న కొత్తగూడెం ప్రాంతంలో కాకుండా మణుగూరులో ఏర్పాటు చేస్తున్నారని, భవిశ్యత్తులో దాని వల్ల ప్రయోజనం ఉండకపోగా మూతపడే అవకాశం కూడా లేకపోలేదన్నారు. ప్లాంటు నిర్మాణం పనులను హైదరాబాద్‌లో డబుల్‌బెడ్‌రూంల నిర్మాణల కాంట్రాక్ట్ తీసుకున్న కంపెనీకే అప్పగించారని, ప్రతి చ.అడుగుకు అక్కడ ఇచ్చిన రేట్ల కన్నా మూడింతలు ఎక్కువకు ఒప్పందం కుదురు చ్చకోవడం వెనక అవినీతి లేదా అని ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ స్కాంపై హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద బహిరంగ చర్చకు తాము సిద్దంగా ఉన్నామని బిఆర్ఎస్ అందుకు సిద్దమేనా అని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నాడని, రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనపై, ప్రజావ్యతిరేక విధానాలపై ఈ పోరాటం కొనసాగుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని బెల్లయ్యనాయక్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, కన్నెబోయిన వెంకన్న, ఎలమందల శ్రీనివాస్, మండల మల్లేష్, బాలు, చంద్రమౌళి, గంగయ్య పాల్గొన్నారు.




## రేవంత్ దిష్టిబొమ్మకు ఉరిపెట్టి దగ్ధం



**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసాడని ఆరోపిస్తూ బిఆర్ఎస్ చేపట్టిన ఆందోళన గూడూరులో రెండో రోజు కూడా కొనసాగింది. ఈమేరకు బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు ఉరి తీసి అనంతరం రోడ్డుపై దగ్ధం చేసారు. కాంగ్రెస్‌పార్టీ వ్యతిరేక నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కిషన్, ప్రచార కార్యదర్శి భూక్య సురేష్, హరీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం ఎస్ఐకి నాయకుల సన్మానం




**గంగారం, జూలై 13, ప్రభాతవార్త**

గంగారం ఎస్ఐగా నూతనంగా బాధ్యతలను చేపట్టిన దిలీప్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈమేరకు గురువారం వేరువేరుగా ఎస్ఐని కలిసిన నాయకులు పరస్పర పరిచయాలు చేసుకొని బొకేలు అందజేసారు. విధి నిర్వహణలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని సన్మానించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కొత్తగూడ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, ఉద్యోగసంఘాల నాయకులు సువర్ణపాక జగ్గారావు, తుర్స భూమయ్య, అక్కపెల్లి సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ నుండి కోమట్లగూడెం ఉపసర్పంచ్ మాదారపు సతీష్, గడుదుల అశోక్‌లు ఉన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతిఒక 1రు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ కోరారు.

# కూలీలను అడ్డుకున్న పంచాయతి కార్మికులు



**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

పారిశుద్య పనులు చేసేందుకు వచ్చిన కూలీలను సమ్మెలో ఉన్న పంచాయతి కార్మికులు అడ్డుకున్న సంఘటన గూడూరులో గురువారం జరిగింది. తమ డిమాండ్ల పరిష్కారం కోసం పంచాయతి కారి ్మకులు గత వారం రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న విశయం తెలిసింది. ఈ క్రమంలో పట్టణంలో పారిశుద్య పనులు నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ చర్యల వైపు పంచాయతి అధికారులు ధృష్టి సారించారు. ఈమేరకు గురువారం ఉదయం పంచాయతి కార్యదర్శి భీమానాయక్ స్థానిక ఎస్సీకాలనీకి చెందిన కూలీలను మాట్లాడి ప్రధాన రోడ్డుపై పారిశుద్య పనులు చేయిస్తున్న క్రమంలో సమ్మె శిబిరం వద్ద ఉన్న పంచాయతి కార్మికులు ఈ విశయం తెలుసుకొని అక్కడికి పరుగెత్తుకొచ్చారు. పనులు చేయకుండా కూలీలను అడ్డుకొని వారిని బ్రతిమాలి వెనక్కు పంపించారు. పంచాయతి కార్యదర్శికి కూడా దండాలు పెడుతూ వేడుకున్నారు. పరిస్థితిపై పంచాయతి కార్యదర్శి అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎంపిఓ చంద్రమోహన్ కూడా అక్కడికి చేరుకొని పంచాయతి కార్మికులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించగా వారు అంగీకరించలేదు. పనులు జరిగిన తర్వాత తాము చేస్తున్న సమ్మెకు విలువెక్కడిదని ప్రశ్నించారు. అధికారులు సహకరించాలని, తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఇదిలా ఉండగా పారిశుద్య నిర్వహణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారుల నుండి ఒత్తిడి ఉన్నందున కూలీలతో పనులు చేయించేందుకు కార్మికులు సహకరించాలని ఎంపిఓ జెఏసి నాయకులను కోరారు.

# కళ్లకు గంతలతో పంచాయతి కార్మికుల నిరసన




**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

తమకు కనీస వేతనాలు అమలు చేయాలన్న డిమాండ్‌తో పంచాయతి కార్మికులు కొనసాగిస్తున్న సమ్మె గూడూరులో గురువారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న శిబిరంలో బైఠాయించిన కార్మికులు గురువారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. తమ డిమాండ్లతో కూడిన నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు బత్తుల వెంకటయ్య, ఎలిశాల సత్యనారాయణ, పాశం సురేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

**కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి: ఎంసిపిఐయు**

రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న పంచాయతి ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం వెంటనే చర య్యలు చేపట్టాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం పంచాయతి కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఉపేందర్ తమ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు. ఏళ్ల తరబడిగా చాలీచాలని వేతనాలతో చాకిరీ చేస్తున్న పంచాయతి కార్మికుల బతుకులు బాగు పడే దిశగా ప్రభుత్వం వారి కోర్కెలను అమలు చేయాలన్నారు. సమ్మె చేస్తున్న సిబ్బందిని కొంతమంది పంచాయతి కార్యదర్శులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ ధృష్టికి వచ్చిందని, అది సరైంది కాదన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం పంచాయతి కార్మికులకు వేతనాలు చెల్లించాల్పిందేనన్నారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి బందెల వీరస్వామి పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులకు కాంగ్రెస్‌పార్టి అండగా నిలుస్తుంది

## -రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి అధికారం చేపట్టడం ఖాయం

## -మాజీఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**గార్ల, జులై13 ప్రభాతవార్త:** న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెచేస్తున్న గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులకు కాంగ్రెస్‌పార్టి అండదండగా నిలుస్తుందని ఖమ్మం మాజీఎంపి కాంగ్రెస్‌పార్టి నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీఇచ్చారు. సిఐటియు రాష్ట్రకమిటి పిలుపుమేరకు మండల కేంద్రంలో గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎనిమిదవ రోజుకు చేరుకున్న సమ్మెశిభిరాన్ని గురువారం బయ్యారం మండల పర్యటనలో భాగంగా వచ్చిన ఖమ్మం మాజీఎంపి, కాంగ్రెస్‌పార్టి నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిషత్ మాజిచైర్మన్ కోరం కనకయ్య,లు గార్ల మండలానికి చేరుకొని స్థానిక కాంగ్రెస్ మండలకమిటితో కలిసి సందర్శించి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా జీపి ఉద్యోగ, కార్మికుల నాయకులతో మాట్లాడి సమ్మెనుద్దేశించి మాట్లాడుతు జీపి ఉద్యోగ, కార్మికులు కుటుంబాలను సైతం వదిలి గత 8 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేకపోవడం విచారకరమన్నారు. గ్రామాలలోని ప్రజలు రోగాలభారిన పడకుండా నిత్యం పరిసరాలను, డ్రైనేజీకాలువలను శుభ్రం చేస్తు పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారు. పనికితగిన వేతనాలు అందించాలని, నిర్లక్ష్యవైఖరి విడనాడి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాటం చెప్పి కాంగ్రెస్‌పార్టికి అధికారం పట్టంగట్టనుందన్నారు. కార్మికుల సమస్యల పోరాటానికి కాంగ్రెస్‌పార్టి అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు గుండా వెంకటరెడ్డి, మీరాపటాన్, బాదావత్ రవినాయక్, తదితరులు వారి వెంటున్నారు.

**జిపికార్మికుల సమ్మెకు టిఎస్ యుటిఎఫ్, టిఎస్ఎటిఎఫ్ ఆదివాసీ,ల సంఘీభావం:**

గురువారం 8వ రోజుకు చేరుకున్న జిపికార్మికుల సమ్మె శిభిరాన్ని ఉపాద్యాయ సంఘం టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు మాళోత్ శివనాయక్, టిఎస్ ఎటిఎఫ్ ఆదివాసీ రాష్ట్రఅద్యక్షులు మోకాళ్ళ రాంచంద్రు ఆద్వర్యంలో జిల్లా, మండల నాయకులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్మకుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అద్యక్షులు, బి. ఈరు, మండల అద్యక్షులు బి. వీరు, బోజ్య, నరేష్, రాము, తదితరులు వారివెంటున్నారు.

# మిల్లింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

**మహబూబాబాద్, జూలై13, ప్రభాతవార్త**



జిల్లాలో రబీలో సేకరించిన ధాన్యంలో మిల్లింగ్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం కలెక్టరెట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. మిల్లుల యాజమాన్యాలు రోజువారిగా మిల్లింగ్‌ను వేగవంతం చేసి ఏజెన్సీలకు సరఫరా చేయాలన్నారు. తక్కువమిల్లింగ్‌శాతం ఉన్న మిల్లులు 24గంటలు మిల్లులు నడిచేందుకు యాజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకొని 100శాతం పనిచేయాలని, ప్రతిరోజు ఫీల్డ్ అధికారులు మిల్లులను తనిఖీ చేసిన సందర్భంలో స్ప్రెడ్‌షీట్స్‌లలో మిల్లింగ్‌ను నమోదు చేయాలని కెపాసిటి ప్రకారం జరుగుతుందా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. ఏజెన్సీకి డెలివరి రోజువారిగా మిల్లింగ్ అయినవి సరఫరా అయ్యేవిధంగా చూడాలని, ఖరీఫ్‌లో అధికమొత్తంలో ధాన్యం సేకరణ ఉంటున్నందున ధాన్యం నిలువలు పూర్తిచేసుకునేందుకు యాజమాన్యాలు మిల్లులు నడుపాలన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలంటే కావాల్సిన సపోర్ట్ అందజేస్తామన్నారు. అనుకున్న విధంగా 100శాతం మిల్లింగ్ పూర్తిచేసి అన్ని జాగ్రత్తలు తీసుకొని సరుకును రవాణా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లాపౌరసరఫరాల అధికారి నర్సింగ్‌రావు, సివిల్‌సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ మండలాల తహశీల్దార్లు, ఫీల్డ్ ఆఫిసర్‌లు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కూడలిలో అడ్డగోలుగా ఆటోల పార్కింగ్

## అడ్డాల పేరుతో జులుం డ్రైవర్ల ఇష్టారాజ్యాం

## ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోని అధికారులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం నగరం నడిబొడ్డున ఉన్న పోచమ్మమైదాన్ జంక్షన్ అత్యంత రద్దీగల ప్రాంతం. ఈ కూడలిలో అత్యధిక రద్దీతో పాటు వ్యాపార సముదాయాలు కలిగి ఉన్న ప్రాంతం అయినందున వాహనాలతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ క్రమంలో రోడ్డుపైనే పెద్ద కొంతకాలంగా ఆటో స్టాండ్ అడ్డాల పేరుతో ఆటో డ్రైవర్లు ఆటోలు, అడ్డగోలుగా వ్యాపార సముదాయాలు ముందుర అలాగే జంక్షన్లో తమకు ఇష్టం వచ్చినట్లుగా ఆటోలను నిలుపుదల చేస్తూ మరి కొంత మంది డ్రైవర్లు మధ్యం సేవించి వచ్చిపోయే వాహనాలకు, పాదచారులకు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ముఖ్యంగా రోడ్డుపైన ఉన్న దుకాణ సముదాయాలకు వినియోగదారులు రాకుండా ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు మొరపెట్టుకున్న ట్రాఫిక్ అధికారులు మొక్కుబడిగా పర్యవేక్షించడం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం పరిపాటిగా మారింది. గతంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రోడ్డు పక్కన రెండు ఆటోల కన్న మించి నిలుప రాదన్న నిబంధనలకు తుంగలో తొక్కి వరంగల్ పోచమ్మ మైదానం జంక్షన్‌లో విచ్చలవిడిగా ఆటోలు నిలుపుతూ అడ్డాల పేరుతో దుకాణదారులపై దుర్బాషలాడుతూ, ఝులుం చూపిస్తున్నారు. కూడలిలో వచ్చిపోయే వాహనాలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నప్పటికి సంబంధిత అధికారులకు ఫోటోలతో సహా ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో మండి బజార్ నుండి స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ స్థలాలు లేక రోడ్డు మీదనే అడ్డగోలుగా కార్లు, టూ వీటర్స్ పార్కింగ్ చేస్తూ మరి ముఖ్యంగా చౌరస్తాలో టిఫిన్ సెంటర్ల తోపుడు బండ్లు చిరు వ్యాపారులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టించుకునే నాథుడే లేడని నవరంగలో పెరుగుతున్న ట్రాఫిక్కును నియంత్రించడం పట్ల అధికారులు చొరవ చూపడం లేదని బహిరంగ విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక ప్రజలకు వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు కాస్తయినా సంబందించి నిబంధనలకు విరుద్ధంగా నగరంలో రోడ్డుకు ఇరువైపులా విచ్చలవిడిగా పార్కింగ్ ఆటోలు అడ్డగోలుగా నడీ రోడ్డుపైనే పార్కింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.





# నగర అభివృద్ధిపై ఎంత దూరమైనా వెళ్తాం

## నాలాలపై అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించే ప్రసక్తే లేదు

## దాస్యం వినయ్‌భాస్కర్





**ప్రభాతవార్త- హన్మకొండ:**

నగర అభివృద్ధిపై ఎంత దూరమైనా వెళ్తాం నాలాలపై అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించే ప్రసక్తే లేదని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. పరువు నష్టం దావా కేసులో భాగంగా గురువారం అదాలత్‌లోని హన్మకొండ జిల్లా కోర్టుకు హాజరై వాంగ్మూలం, ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ హనుమకొండ నయింగనర్‌లోని పెద్ద నాలాపై చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం అక్రమ నిర్మాణం చేసినది, 2016 సెప్టెంబర్ ఈ తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా అక్రమంగా కట్టిన ఈ నిర్మాణాల వలన ప్రసహించే నీరు అంతా నయీమ్ నగర్‌లో లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలో చేరాయి. మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు నాలాలపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి నీరు నాలాల గుండా ప్రవహించే విధంగా చూడాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు అందరితో కలిసి నాలాల పర్యవేక్షణకు వెళ్లడం జరిగింది. ఆ సమయంలో చైతన్య డిగ్రీ కాలేజ్ యాజమాని పురుషోత్తంరెడ్డి ఉద్దేశపూర్వకంగా నపై తప్పుడు ఆరోపణలు చేశారు. న్యాయస్థానంపై పూర్తి నమ్మకంతో ఈ తప్పుడు ఆరోపణలపై పురుషోత్తంరెడ్డిపై ఈ రోజున పరువు నష్టం దావా వేయడం జరిగింది. హన్మకొండ జిల్లా కోర్టులో జడ్జ్‌కి సాక్షాధారాలు అందించారు. ఈ నెల 24వ తేదిన మళ్లీ కోర్టుకు హాజరుకావాలని జడ్జి సూచించడం జరిగింది. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారే ఇలా నాలాంటి ప్రజాప్రతినిధలపై తపడు ఆరోపణలు చేయడం చాలా బాధాకరమని అన్నారు.

# ఆయిల్‌ఫామ్ నర్సరీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## - ఉద్యానవన శాఖ హనుమకొండ జిల్లా

**ప్రభాతవార్త- హన్మకొండ:**

గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లాకు కేటాయించబడిన ఆయిల్‌ఫాం కంపెనీ అయినటువంటి కేఎస్‌బయో సైన్సెస్ వారి నర్సరీని సందర్శించారు. నర్సరీలో మొక్కలు పెంపకం, రైతుల వివరాలు రాయితీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నర్సరీలను తిమ్మాపూర్‌లో 10 ఎకరాలలో సెంట్రల్ జైలు ఆవరణంలో 21 ఎకరాలలో నిర్వహిస్తామని తెలిపారు. నర్సరీలలో మొక్కలను పెంచడానికి అవసరమైన విత్తనాలను కోస్టారికా, ఇండోనేషియా నుండి దిగుమతి చేయడం జరుగుతుందని, దిగుమతి చేసిన విత్తనాలను మొదట షెడ్ నెట్ కింద నాలుగు నెలలు పెంచి, ఆ తర్వాత నాలుగు నెలల వయసున్న మొక్కలను బయట సెకండరీ నర్సరీలో 8 నెలలు పెంచిన మొక్కలను రైతులకు రాయితీపై సరఫరా చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఆర్. శ్రీనివాస్‌రావు, ఉద్యానవన అధికారులు ఎస్. శంకర్, బి. మానస, కేఎస్ బయోసైన్సెన్ కంపెనీ ప్రతినిధులు, పీవీ కుశాల్‌రెడ్డి, నర్సరీ యజమానులు, సెంట్రల్ జైలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

